


RNI : APBIL/2023/86665

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 300 | మంగళవారం 10 డిశంబర్ 2024 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00


GUNTUR VOL-01 ISSUE - 300 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 10 TUESDAY DECEMBER 2024 PAGES : 8 Rs :2-00

# సంక్రాంతి ముందే వచ్చింది



శ్రీకాకుళం,: 'రాష్ట్రంలో రైతులందరికీ సంక్రాంతి ముందే వచ్చింది. ధాన్యాన్ని సేకరించిన 24 నుంచి 48 గంటల్లోనే వారి ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం. దళారులకు ధాన్యాన్ని విక్రయించుకోవద్దు. ప్రతి గింజా కొంటాం. మీ ఇబ్బందులు చూసి కొనుగోలు నిబంధనల్లో రైతుకి పూర్తి ప్రయోజనం కలిగేలా మార్పులు చేయాలని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు'.. అని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం బుడుమూరు గ్రామ పంచాయతీ కలిశెట్టి గూడెంలో సోమవారం మధ్యాహ్నం ఆయన పర్యటించారు. అక్కడే ధాన్యం కొనుగోలు కేంద్రం పనితీరును స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 'అకాల వర్షాల దృష్ట్యా తేమ శాతం పెంచాం. ధాన్యం కొన్న 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బు వేస్తున్నాం, రైతుల్లో ధైర్యం నింపేలా వారి దగ్గరకు వెళ్తున్నాం. 17 శాతానికి మించి తేమ ఉంటే ధాన్యం కొనక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్న సమాచారంతో వాటిలో మార్పులు చేసి ధాన్యంలో 24-25 తేమ శాతం ఉన్నా కొనుగోలు చేయాలని ఆదేశాలిచ్చా'మన్నారు. శ్రీకాకుళంలో రూ.40 కోట్లతో ధాన్యాన్ని ఆరబెట్టి ఎండబెట్టే పరిశ్రమను నెలకొల్పుతామని, ఉత్తరాంధ్ర జిల్లాల రైతులకు ఈ పరిశ్రమ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లు మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో రైతులకు ధాన్యం కొనుగోలు కింద రూ.36 కోట్లు వారి అకౌంట్లలో జమ చేశామని దాదాపు 1.1 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని వివరించారు. ఈనెల 11వ తేదీ నుంచి వర్షాలు పడే అవకాశం ఉన్నందున ఆ తర్వాత కోతలు, నూర్పులు చేయాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. పూర్తి స్థాయిలో గోనెలు, టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కోరాడ త్రినాధ స్వామి, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్, పౌరసరఫరాల శాఖ అధికారులు, బెజ్జపురం యూత్ క్లబ్ చైర్మన్ ప్రసాద రావు మాస్టారు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిలో నిలిచిన పట్టు - బై పోల్‌లో గెలుపు..



అమరావతి: గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బై పోల్ లో యూటీఎఫ్ విజయం సాధించింది. హోరా హోరీగా సాగిన ఉప ఎన్నికల పోరు లో తొలి రౌండ్ కౌంటింగ్ లోనే యూటీఎఫ్ అభ్యర్థి గోపీ మూర్తి గెలుపొందారు. ఇక్కడ గెలుపును ఉపాధ్యాయ సంఘాలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. అయితే, యూటీఎఫ్ ఇక్కడ మరో సారి తమ పట్టు నిరూపించుకుంది. కౌంటింగ్ పూర్తి కాకుండా తొలి రౌండ్ లో 50 శాతానికి పైగా ఓట్లను దక్కించుకున్న గోపీ మూర్తి విజయం పైన ప్రకటన ఇక లాంఛనంగా మారింది. ఈ సాయంత్రానికి అధికారికంగా ఫలితం వెల్లడి కానుంది. గోదావరి పరిధిలోని అయిదు జిల్లాల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో యూటీఎఫ్ విజయం సాధించింది. తొలి ప్రాధాన్యత ఓట్లతో గోపీ మూర్తి కావాల్సిన మెజార్టీ నెంబర్ సాధించారు. ఈ నెల 5న జరిగిన ఎన్నిక ల్లో మొత్తం 15,495 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా, 50 శాతం పైగా ఓట్లను దక్కించుకోవటంతో గోపీ మూర్తి విజయం ఖాయమైంది. కొత్తగా గెలిచిన ఎమ్మె ల్సీ కు రెండేళ్ల రెండు నెలల పదవీ కాలం మిగిలి ఉంది. ఈ రోజు కాకినాడ జేఎన్టీయూలో 14 టేబు ళ్లలో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. లెక్కింపు ప్రారం భమైన సమయం నుంచి గోపీ మూర్తి ఆధిక్యత కొనసాగుతోంది. 2/3 ఓట్లతో గోపీ మూర్తి విజయం ఖాయం చేసుకున్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఐదు జిల్లాల పరిధిలో 16,737 మంది ఓటర్లు ఉన్నారు. కానీ 15,490 ఓటర్లు మాత్రమే ఓటు హక్కును వినియోగిం చుకు న్నారు. కాకినాడ జిల్లాలో మొత్తం 3418 మంది ఓటర్లు ఉన్నారు. ఉభయ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మె ల్సీ షేక్ సాబ్జీ రోడ్డు ప్రమాదం లో మరణిం చడంతో ఉపఎన్నికలు నిర్వహించారు. కాగా, ఈ ఎప ఎన్నికల్లో బుర్రా గోపి మూర్తి, డా.కవల నాగేశ్వరరావు, పలుగు దీపక్, గంధం నారాయణరావు, నామన వెంక టలక్ష్మి అభ్యర్థులు పోటీలో నిలిచారు. ప్రచా రంలో .. పోలింగ్ వరకు అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకోవటానికి అన్ని ప్రయత్నాలు చేసారు. ప్రత్యేక పరిశీలకుల సమక్షంలో కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. ఎన్నికల్లో విజయం ఖాయమైన గోపీ మూర్తిని పలువురు అభినందించారు.

# బీజేపీ రాజ్యసభ ఎంపీగా ఆర్ కృష్ణయ్య-ముగ్గురితో జాబితా విడుదల



అమరావతి: త్వరలో జరిగే రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే ముగ్గురు అభ్యర్థుల జాబితాను బీజేపీ ఇవాళ విడుదల చేసింది. ఇందులో వైసీపీ మాజీ ఎంపీ, బీసీ నేత ఆర్ కృష్ణయ్యకు ఏపీ నుంచి పోటీ చేసే అవకాశం కల్పించారు. అలాగే హర్యానా నుంచి రేఖా శర్మ, ఒడిషా నుంచి సుజీత్ కుమార్ ను అభ్యర్థులుగా ఎంపిక చేశారు. వీరు త్వరలో రాజ్యసభకు జరిగే ఉపఎన్నికల్లో ఆయా రాష్ట్రాల నుంచి పోటీ చేయబోతున్నారు.వాస్తవానికి ఏపీలో వైసీపీలో రాజ్యసభ సభ్యులుగా ఉన్న మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్ కృష్ణయ్య ఈ మధ్యే ఆ పార్టీకి, తమ పదవులకు రాజీనామా చేశారు. దీంతో వీరి రాజీనామాల్ని రాజ్యసభ ఛైర్మన్ ఆమోదించారు. ఈ నేపథ్యంలో ఏపీలో కూటమి నుంచి ముగ్గురు అభ్యర్థుల్ని గెలిపించుకునే అవకాశం ఉండటంతో ఆర్ కృష్ణయ్యకు బీజేపీ నుంచి అవకాశం కల్పించారు. అలాగే మిగిలిన రెండు సీట్లకు టీడీపీ అభ్యర్థుల్ని నిలబెట్టబోతోంది. వైసీపీకి, ఎంపీ పదవులకు రాజీనామాలు చేసిన ముగ్గురు నేతల్లో ఆర్ కృష్ణయ్యకు బీజేపీ తిరిగి అవకాశం కల్పిస్తుండగా.. బీద మస్తాన్ రావుకు టీడీపీ అవకాశం ఇస్తోంది. మూడో సీటుకు మాత్రం మోపిదేవి వెంకటరమణకు బదులుగా సానా సతీష్ కు అవకాశ దక్కనుంది. ఇవాళ వీరిద్దరి పేర్లను టీడీపీ ప్రకటించబోతోంది. అనంతరం రేపు వీరు ఎంపీ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేస్తారు. రేపటితో రాజ్యసభ ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ల గడువు ముగియనుంది.

# నియోజకవర్గ అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం



రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 09 : బాపట్ల విద్యా కేంద్రం కాబట్టి మెగా పేరెంట్ మీటింగు బాపట్లలో ఏర్పాటు చేయటం చరిత్ర స్థాయిలో చిరస్థాయిగా నిలుస్తుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. సోమవారం పట్టణంలోని తెదేపా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో శాసనసభ్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కాకముందే ముఖ్యమంత్రి బాపట్ల పర్యటనకు రావటం, పట్టణంలో పేరెంట్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేయడం బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి నాంది అని అన్నారు. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయటం విద్యాశాఖ మంత్రి లోకేష్ కంకణం కట్టుకున్నారని అన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం. సంక్షేమంపై అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో మాజీ స్థానిక ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ విమర్శలు చేయడం తగదని హెచ్చరించారు. మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తి చేసి 2024 నాటికి అడ్మిషన్లను పూర్తి చేస్తామని తెలియజేసిన వైసిపి ప్రభుత్వం మూడు సంవత్సరాలు దాటినా కూడా నిర్మాణాలు పూర్తి చేయకపోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని శాసనసభ్యులు అన్నారు. గత పాలనలో డ్రైనేజీ వ్యవస్థను నాశనం చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి కే దక్కిందని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి బాపట్ల కు వచ్చి ఎస్ ఎస్ ట్యాంక్ నిమిత్తం 100 ఎకరాలు కేటాయిస్తున్నారని చెప్పినా మంచినీటి చెరువు ఎక్కడో చూపించలేదు అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో బాపట్ల ని అభివృద్ధి చేయడం కోసం వంద పడకల ఆసుపత్రి నుండి 300 పడకులు ఆసుపత్రిగా మార్చాలని నిర్ణయించమని తెలిపారు. అంతేకాకుండా బాపట్ల అభివృద్ధి కోసం 35 శాఖల ప్రతిపాదనలో ముఖ్యమంత్రికి అందజేశామని తెలియజేశారు. ప్రజలకు దొంగ మాటలు చెప్పి మోసం చేసే జీవితం నాది కాదని అది వారికే చెల్లుతుందని అన్నారు. నాడు నేడు కింద మున్సిపల్ హైస్కూల్ కు 40 లక్షలు నిధులు వెచ్చించి ఏ పని చేయకుండా 40 లక్షలు కాంట్రాక్టర్ కు ముట్ట చెప్పారని తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలో మున్సిపల్ హైస్కూల్లో ఏడు నెలలు అన్ని విధాల హక్కులతో అభివృద్ధి చేసి వచ్చే విద్య సంవత్సరం ప్రారంభించే నాటికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేత ప్రారంభిస్తామని తెలిపారు. నేను మాటలు చెప్పే వ్యక్తిని కాదు పనిచేసి చూపించే వ్యక్తిని అని అది వైసిపి నాయకులు గమనించాలని కోరారు. పట్టణంలో నాలుగు కిలోమీటర్ల రోడ్లు వేసినంత మాత్రాన అభివృద్ధి అయినట్లు అని చెప్పటం సొంత డప్పు కొట్టుకోవడం ఆపాలని కోనాను హెచ్చరించాడు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్న ప్రభుత్వం తమదేనని 48 గంటల లోపల పండించిన రైతుకు ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గోలపాల శ్రీనివాసరావు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 09 : మండలంలోని గ్రామాల ప్రజలు,రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డిఓ గ్లోరియా పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఇనగల్లు, చినగం దిపాడు గ్రామంలో రెవెన్యూ గ్రామ సదస్సు నిర్వహించారు. పాల్గొన్న ఆర్డీవో మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సదస్సులు నిర్వహిస్తున్నదని తెలిపారు. భూ సమస్యలు ఉన్నవారి నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని చెప్పారు .ఆయా శాఖల అధికారులు పరిష్కరిస్తారని చెప్పారు. ఈ రెండు గ్రామాల్లో 14 అర్జీలు రాగా భూ సర్వే చేయిం చాలని10 అర్జీలు, పట్టాదారు పాసుపుస్తకాలు సవరణ కొరకు నాలుగు అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తాసిల్దార్ బ్రహ్మయ్య, అగ్రికల్చర్ జెడి రామకృష్ణ, ఆర్టికల్చర్ జెడి జన్నమ్మ , ఏడీఏ మోహన్ రావు, ఏవో రామ్మోహన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమమునకు 105 అర్జీలు




రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 09 : ప్రజా సమస్యలపై వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు ప్రజా సమస్యలపై వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. రెవిన్యూ సదస్సులో వచ్చిన అర్జీల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని వాటిని పిజిఆర్ఎస్ లో నమోదు చేయాలని చెప్పారు. జిల్లా అధికారులు సంబంధిత శాఖల పరిధిలోని పనులను పూర్తి చేయడమే కాకుండా పూర్తయినటువంటి పనుల వివరములను ఎప్పటికప్పుడు యాప్లో నమోదు చేయాలన్నారు. పాఠశాల భవనాల మరమ్మత్తులు, మౌలిక వసతులు అన్నీ కూడా పూర్తి చేయుటకు ప్రతిపాదనలు పంపాలన్నారు. 0 నుండి 5 సంవత్సరాలలోపు వయసు గల పిల్లలందరికీ ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రంలో నమోదు చేయాలని ఆయన చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 105 అర్జీలు అందాయి అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ పద్మావతి, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి, సాంఘిక సంక్షేమ అధికారి రాజా దుబేరా, పౌరసరఫరాల అధికారి విలియమ్స్, గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## హక్కుల కోసం..

రక్తం ఏరులై పారుతున్నా, బాంబులకు శరీరాలు శకలాలుగా మారుతున్నాశొ% ఆగని హక్కుల పోరాటం. కొండలు గుట్టల్లోని విలువైన ఖనిజాల కోసం హక్కుల హననం ఒకవైపు, మతం పేరుతో మైనార్టీల హక్కులపై నిరంతర దాడి మరోవైపుశొ% యధేచ్ఛగా సాగిపోతోంది. గాజా నుంచి మణిపూర్ వరకూ సాగుతోన్న మారణహోమం మనకిదే గుర్తు చేస్తోంది. 'ఏ దేశ చరిత్ర చూసినా/ ఏమున్నది గర్వకారణం?/ నరజాతి చరిత్ర సమస్తం/ పరపీడన పరాయణత్వం/శొ% నరజాతి చరిత్ర సమస్తం/ రణరక్త ప్రవాహసిక్తం' అంటారు మహాకవి శ్రీశ్రీ. ప్రపంచ వ్యాప్తంగా నేడు మానవ హక్కులపై దాడి జరుగుతోంది. జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ వివక్షలకు గురవుతూనే వున్నారు. యుద్ధం జరుగుతున్న ప్రతిచోటా మొదటి బాధితులు బాలలు, మహిళలే. 'ఎవరినీ చిత్ర హింసలకు గురిచేయరాదు. ఎవరినీ క్రూరమైన, అమానవీయమైన, అవమానకరమైన శిక్షకు గురిచేయరాదు' అని ఐక్యరాజ్య సమితి రూపొందించిన మానవ హక్కుల పత్రం స్పష్టం చేస్తోంది. అందరి హక్కులు కాపాడతామని ఐరాస సభ్యదేశాలు సంకల్పం తీసుకున్నాయి.గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తోన్న జాతి హననంపై ఐక్యరాజ్యసమితితో పాటు మానవహక్కుల సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాశొ% మానవ హక్కుల పరిరక్షకులుగా ఫోజు పెట్టే అమెరికా కానీ, ఇతర పశ్చిమ దేశాలు కానీ పల్లెత్తు మాట అనడంలేదు. మరోవైపు, మణిపూర్ తగలబడుతోంటే భారత్‌లో ప్రజాస్వామ్యం విలసిల్లుతోందని దండోరవేస్తూ విదేశీ పర్యటనల్లో మునిగితేలుతున్నారు ప్రధాని నరేంద్రమోడీ. ప్రపంచంలోనే అతి పెద్ద జనాభా వున్న దేశంగా అవతరించిన భారత్ ఇప్పటికే ఆహార అభద్రత, పర్యావరణం, నిరుద్యోగం, పిల్లల్లో రక్తహీనత వంటి అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే, ఇది చాలదన్నట్లుశొ% ఇకనుంచి కొత్త జంటలు కనీసం ముగ్గురు పిల్లలను కనాలని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పిలుపునిచ్చారు. అస్సాంలో బీఫ్ తినడంపై నిషేధం విధించింది అక్కడి బిజెపి ప్రభుత్వం. వాస్తవానికి అక్కడ బీఫ్ తినడం నిషేధం కాదు. ఉత్తరప్రదేశ్‌లో ఒక హిందువు ఇంటిని డాక్టర్ అయిన ఒక ముస్లిం వ్యక్తి కొనుక్కున్నాడని నానాయాగీ చేసి, ఆ ఇంటిని తిరిగి ఇప్పించేశారు. దేశంలో ప్రతిరోజూశొ% ప్రతిచోటా హక్కుల ఉల్లంఘన సాగిపోతూనే వుంది. ప్రజలు ఏమి తినాలో, ఏమి ధరించాలో, ఏ యిల్లు కొనుగోలు చేయాలోశొ% చివరకు ఎంతమంది బిడ్డలను కనాలో కూడా వారే నిర్ణయించేస్తూశొ% హక్కులను పాతరేస్తున్నారు. 'మన పోరాటం డబ్బుకోసం కాదు, అధికారంకోసం కాదుశొ% స్వేచ్ఛ, మానవత్వ పునరుద్ధరణలే మన లక్ష్యాలు' అంటారు అంబేద్కర్.సృష్టిలోని ప్రతి వ్యక్తికీ హక్కులుంటాయి. ఒక వ్యక్తి అభివృద్ధి సాధించాలంటే, ఆహారం, విద్య, వైద్యం, నైపుణ్యం, స్వేచ్ఛ వంటి సదుపాయాలతో పాటు ముఖ్యంగా జీవించే హక్కు ప్రతి ఒక్కరికీ వుంటుంది. 'బతుకంటే చావు కాదనీ/ ఆహారమంటే గాలి కాదనీ/ ఈ భూమి ఎవరి సొత్తు కాదనీ/ బతికే హక్కు మీకు వుందనీ మీరు తెలుసుకుంటారు' అంటారో కవయిత్రి. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం వంటి మానవీయ విలువలను సమర్థించే ప్రజాస్వామ్య వ్యవస్థలో కనుమరుగవుతున్న ఈ హక్కుల కోసం పోరాటం చేయాల్సివస్తోంది. సమానత్వం, భావప్రకటన, వ్యక్తి స్వేచ్ఛ, మత స్వేచ్ఛ వంటివి రాజ్యాంగం ఈ దేశ పౌరులకు ప్రసాదించిన హక్కులు. ఒక వ్యక్తి హుందాగా, స్వేచ్ఛగా బతకడానికి అవి కనీసావసరం. ఇవి ప్రజాస్వామ్య వ్యవస్థలో అంతర్భాగం. అణచివేతలేని సమాజ నిర్మాణం కోసం నిరంతరం సాగించే కృషికి గుర్తుగా ప్రతి యేడాది డిసెంబర్ 10ని 'మానవహక్కుల దినోత్సవం'గా ప్రపంచమంతా పాటిస్తోంది. 'మనకి మిగిలినవి హక్కులు- బాధ్యతలన్నీ ప్రభుత్వానివి' అంటాడు బుచ్చిబాబు. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనల నుంచి, విధ్వంసం నుంచి కాపాడేందుకు అంతర్జాతీయ సమాజం మేల్కొనాలి. మానవ హక్కులను పరిరక్షణకు నడుం కట్టాలి.

## నలుగురు అంతర్రాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్టు..



రాయల్ జర్నలిజం రాయచోటి డిసెంబర్ 9: రాయచోటిలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం పరేడ్ మైదానంలో, జిల్లా ఎస్పీ శ్రీ. వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారి ఆదేశాలమేరకు జిల్లా అదనపు ఎస్పి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పి మాట్లాడుతూ.. బత్తుల వినోద్ వయసు 19 సంవత్సరంలు తండ్రి పేరు వెంకటరమణ డోర్ నెంబరు 14-21 నల్లగుట్లపల్లి గ్రామం, సీటిఎం పంచాయతీ మదనపల్లి మండలం అన్నమయ్య జిల్లా, మరో ముగ్గురి నుండి, 65 లక్షల రూపాయలు విలువ చేసే 37 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు, వారిపై కేసు నమోదు చేశామని, మోటార్ సైకిల్స్ దొంగతనం చేసిన నలుగురిలో ముగ్గురు 18 సంవత్సరాలలోపు (మైనర్లు) చదువుకునే పిల్లలు ఉన్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలపై మరియు వారు చేసే పనుల పైన దృష్టి పెట్టి, వారిని సక్రమమైన మార్గంలో నడిచేలా మార్గ నిర్దేశం చేయాలని జిల్లా అదనపు ఎస్పి సూచించారు.అన్నమయ్య జిల్లాలో గత కొద్ది నెలలుగా మోటార్ సైకిల్స్ దొంగతనం కావడంతో సదరు దొంగలను పట్టుకోవడానికి సవాల్ గా స్వీకరించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ. వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, రాయచోటి డీఎస్పీ యం.ఆర్ కృష్ణమోహన్ , వాయల్పాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.ప్రసాద్ బాబు గారి పర్యవేక్షణలో, వాయల్పాడు స్టేషన్ ఎస్ఐలు చంద్రశేఖర్, శ్రీహరిలు, వాయల్పాడు పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి పక్కా సమాచారం మేరకు, 8/12/2024 తేదీ తెల్లవారుజామున ఉదయం నాలుగు గంటలకు మూడు రోడ్ల కూడలి వాయల్పాడు రైల్వే స్టేషన్ దగ్గర, మదనపల్లి-తిరుపతి రోడ్డులో వాహనాలు తనిఖీ చేయుచుండగా, మదనపల్లె వైపు నుండి రెండు మోటార్ సైకిల్స్ లో నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా రావడం చూసి వారిని పట్టుకుని విచారించగా, వారి విచారణలో సదరు నలుగురు వ్యక్తులు జల్సాలకు అలవాటుపడి వాయల్పాడు పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు మోటార్ సైకిల్ తో పాటు, అన్నమయ్య జిల్లా చుట్టుపక్కల జిల్లాలైన చిత్తూరు మరియు తిరుపతి జిల్లాలతో పాటు కర్ణాటక రాష్ట్రంలో మొత్తం 37 మోటార్ సైకిల్స్ దొంగతనం చేశామని వారు ఒప్పుకున్నారని, వారి వద్ద నుండి 37 మోటార్ సైకిల్స్ ను రికవరీ చేసి వారిని 8/12/ 2024వ తేదీ సాయంత్రం 5:30 గంటలకు అరెస్టు చేయడం జరిగిందని, ఇందులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించినట్లు, రికవరీ చేసిన మోటార్ సైకిల్స్ విలువ సుమారు 65 లక్షల రూపాయలు ఉంటుందని అన్నమయ్య జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ శ్రీ యం. వెంకటాద్రి

## స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర ఓబన్న విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించండి



రామసముద్రం డిసెంబర్ 8 రాయల్ జర్నలిజం. మండల కేంద్రంలోని వడ్డెర సంఘ అధ్యక్షుడు రెడ్డప్ప సోమవారం తహసిల్దార్ నిర్మలాదేవి మరియు ఎంపీడీవో భాను ప్రకాష్ కి స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర ఓబన్న విగ్రహం ఏర్పాటుకు మండల కేంద్రంలో స్థలాన్ని చూపి వాలంటూ సంఘంతో కలిసి వినతిపత్రం సమర్పించారు.విగ్రహం ఏర్పాటుకు వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ కుల అధ్యక్షుడు రెడ్డప్ప, వాళ్లప్ప, ముని వెంకటప్ప, వెంకటప్ప, సుబ్రహ్మణ్యం,తెలిపారు.

## అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 09 : పలు సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధ్యులకు భరోసాగా పోలీసు శాఖ ఉండాలని జిల్లా ఎస్పీ తుషారు డ్యూడి అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఎస్పీ జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. తమ సమస్యలను వెలుబుచ్చుకోవడానికి కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్టపరిధిలో విచారించి నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమానికి 37 మంది అర్జీల ద్వారా ఎస్పీకి విన్నవించుకున్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి. పి. విఠలేశ్వర్, పి జి ఆర్ ఎస్ ఇంచార్జి సీఐ శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఐ.ఎఫ్.టి.యు ఆద్వర్యంలో కామ్రేడ్ మాదాల నారాయణస్వామికి ఘన నివాళ్ళు

రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 09 : కామ్రేడ్ మాదాల నారాయణస్వామి 11వ వర్ధంతి సందర్భంగా సోమవారం అంబేద్కర్ భవనంలో టీ నాగేశ్వరరావు (ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్షులు) అధ్యక్షతన జరిగిన సభలో ఎన్. విష్ణు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ మాదాల నారాయణస్వామి మైనంపాడు లో పుట్టి ఆనాటి రోజుల్లోనే బెనారస్ యూనివర్సిటీలో ఎంఏ ఎకనామిక్స్ పూర్తి చేసి ఉద్యోగాల వైపు కాకుండా సమసమాజాన్ని నిర్మించే శాస్త్రీయ సోషలిస్ట్ భావజాలానికి అంకితం అయ్యాడు అని అన్నారు.కమ్యూనిస్టుగా ఎవరైనా జీవితం ప్రారంభవించవచ్చు కానీ జీవితాంతం కమ్యూనిస్టుగా జీవించడం అందరి వల్ల సాధ్యం కాదు అటువంటి జీవితాన్ని కామ్రేడ్ మాదాల గారు తుది శ్వాస వరకు జీవించారు. ఆయన ఆశయాలను లక్ష్యాలను ముందుకు తీసుకుపోవాల్సిన కర్తవ్యం నేటికీ మన ముందు మిగిలే ఉందని అన్నారు.




అనంతరం ఈ సభలో అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మేకల ప్రసాద్ మాట్లాడుతూ అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములు భూమిలేని నిరుపేదలకు పంచాలని నిరుపేదలు, పేదలు ఉపాధి నిమిత్తం ప్రభుత్వ భూములు సేకరించి పరిశ్రమలు నిర్మించి శ్రమజీవులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రగతిశీల మహిళా సంఘం బాపట్ల డివిజన్ కార్యదర్శి మువ్వల పల్లవి మాట్లాడుతూ దేశంలో ప్రమాదకరంగా ముంచుకొస్తున్న అమెజాన్, రిలయన్స్, వాల్ మార్ట్, బెస్ట్ ప్రైస్ తదితర బహుళ జాతి సంస్థల ధాటికి నలిగిపోతున్న చిరు వ్యాపారులు మిని కిరాణా వ్యాపారాలు చేసుకునేవ్యాపారులను, అన్ని రంగాల వారిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోకపోతే ప్రత్యేక ఉద్యమ కార్యాచరణకు పాల్గొంటారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ .కే అజిత పిఓడబ్ల్యు నాయకులు, ఏ శ్రీను ఐఎఫ్టియు, జై కల్పన పి ఓ డబ్ల్యు డివిజన్ నాయకులు, కే అన్నమ్మ బాపట్ల పట్టణ అధ్యక్షులు,%ు%. మహేష్ ఐ ఎఫ్ టి యు, తదితరులు పాల్గొన్న ఈ సభలో 100 మంది నిరుపేదలు పాల్గొని వారి వారి సమస్యలను చర్చించారు.

## రాయచోటి ఏరియాప్రభుత్వ ఆసుపత్రి నందు అరుదైన శస్త్రచికిత్స




రాయల్ జర్నలిజం రాయచోటి డిసెంబర్ 9: రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు అరుదైన శస్త్రచికిత్స డాక్టర్ మహేశ్వర రాజు, అనస్తియా డాక్టర్ అనిల్ కుమార్ రాజు, గైనకాలజిస్ట్ డాక్టర్ కోటేశ్వరి, వైద్య సిబ్బంది, మరియు ఆపరేషన్ థియేటర్ స్టాప్, వార్డు స్టాప్, దాదాపు రెండు గంటల పాటు శ్రమించి కణితి ( గడ్డ)తొలగించి ఆపరేషన్ విజయవంత చేశారు. వివరాలకు వెళ్తే డి. రెడ్డమ్మ 32 సంవత్సరాల వయసు భర్త పేరు రెడ్డయ్య, లక్కిరెడ్డిపల్లె మండలానికి చెందిన దంపతులు. ఒక సంవత్సరం నుండి తీవ్ర కడుపునొప్పి, మరియు రక్తహీనతతో బాధపడుతూ, రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి నందు వైద్యం కోసం వచ్చినది, డాక్టర్ మహేశ్వర రాజు, వైద్య పరీక్షలు నిర్వహించారు, అనంతరం ఆమె కడుపులో3 కేజీల 500 గ్రాములు, పెద్ద కణతి (గడ్డ) ఉండడం గుర్తించారు. ఆమెకు రెండు ప్యాకెట్లు రక్తం ఎక్కించిన తర్వాత ఆపరేషన్ విజయవంతం చేశారు. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డేవిడ్ కుమార్, అనస్తియా డాక్టర్ శివ, డాక్టర్ కిరణ్ కుమార్, పేద ప్రజలకు అందుబాటులో ఉండి, మరిన్ని వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. పేద ప్రజలు ఎంతో నమ్మకంతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు గల్ఫ్ నుండి గల్ఫ్ నుండి ఇక్కడకు వచ్చి ఆపరేషన్ చేయించుకోవడం చాలా సంతోషదగ్గ విషయం అన్నారు. ఆపరేషన్ చేయించుకున్న, రోగికి డాక్టర్లు ధన్యవాదాలు, తెలిపారు. రోగి బంధువులు డాక్టర్ మహేశ్వర రాజు, మరియు అనస్తియా,డాక్టర్ అనిల్ కుమార్ రాజు, మరియు వారి వైద్య బృందం సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అన్నమయ్య జిల్లా ఎస్ఇ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఇ ఎస్.రమణ



రాయల్ జర్నలిజం రాయచోటి , డిసెంబర్ 9:అన్నమయ్య జిల్లా ఏపీఎస్పీడీసీఎల్, ఎస్ఇ గా ఎస్. రమణ గారు సోమవారం ఉదయం 10:00 గంటలకు రాయచోటి సర్కిల్ ఆఫీస్ నందు బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఇంజనీర్లు, ఉద్యోగులు, కార్మికులు మరియు కాంటాక్ట్ కార్మికులు పాల్గొన్నారు. అనంతరం చిన్నమండెం మండలంలోని కేశపురం గ్రామంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛే అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లాలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని రైతులకు ఎటువంటి సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆయనకు సూచించారు. విద్యుత్ సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే వెంటనే తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని మంత్రి తెలిపపారు.

రాయల్ జర్నలిజం ద్వి భాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ప్రజా ప్రభుత్వంలో ప్రజల నాయకుడు..

రాయల్ జర్నలిజం(చీరాల) డిసెంబర్ 09 : చీరాల: రేపటి కోసం...ప్రజా ప్రభుత్వంలో ప్రజల నాయకుడిగా మాలకొండయ్య భేష్ అనిపించుకుంటున్నాడని, బడుగు బలహీనర్గాలకు ప్రతినిధిగా చీరాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని ఎన్నికల ముందు నియోజక వర్గ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు చీరాల శాసన సభ్యులు మాలకొండయ్య నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని రాజకీయ విశ్లేషకులు నియోజక వర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు..

**జూన్ 21ప్రమాణ స్వీకారం.. సమస్యలు స్వగతం.**

చీరాల శాసన సభ్యులు గా ప్రమాణ స్వీకారం చేసిన రోజే నియోజకవర్గంలో గ్యాంగ్ రేప్ హత్య జరిగింది తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళి నిందితులను అరెస్టు చేసేలా చేసి బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరుపున అండగా నిలిచారు..వెను వెంటనే జరిగిన రెండు హత్యలను సైతం సవాల్ గా తీసుకొనిశాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని ఉపేక్షించేది లేదని రౌడి ముకలకు సందేశం పంపించారు...

**విహారయాత్రలకు వచ్చే వారికి రక్షణ..**

వేగంగా అభివృద్ధి చెందుతున్న చీరాలకు దూర ప్రాంతాలనుంచి సముద్ర తీరంలో సేద తీరేందుకు విహార యాత్రికులు వస్తుంటారు..అయితే తీరంలో మునిగి ప్రమాద వశాత్తూ మరణిస్తున్న యువకులను చూసి చీరాల శాసన సభ్యులు చలించిపోయారు .తీరానికి వచ్చే యాత్రికుల ప్రాణాల రక్షణ కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని మెరైన్ పోలీసులతో పాటు చీరాల ప్రాంత రిసార్ట్స్ యజమానులు సైతం గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశాలిచ్చారు ..తిరప్రాంతనికి సేద తీరేందుకు వచ్చే యాత్రికుల ప్రాణాలకు రక్షణ కల్పించారు .

**చెడు ప్రచారం**

విహార యాత్రకు వచ్చే వారికి ఖచ్చితంగా రక్షణ చర్యలు తీసుకోవాల్సిందేనని కఠినంగా వ్యవహరించడంతో ఇది నచ్చని కొందరు ప్రతిపక్ష నేతలు తప్పుడు ప్రచారానికి తెరలేపారు..అవినీతిపరుడు అంటు బురద చల్లారు కానీ శాసన సభ్యులు గా తను నమ్మిన సిద్ధాంతాన్ని మాలకొండయ్య అమలు చేసి తిట్టినోళ్ళతోనే పొగిడేలా చేశారు.**అభివృద్ధికి శ్రీకారం..**

ఏ నాయకుడైనా ఎన్నికల ముందు వరకే అభివృద్ధి మంత్రం జపిస్తారు గెలిచాక ఆ ఊసే ఎత్తరు కానీ చీరాల శాసన సభ్యులుగా పోటీలో నిలచిన నాడు ఎన్నికల ప్రచారంలో ఏమైతే చెప్పారో చెప్పిన ప్రతి హామీ నిరవేరుస్తామని ఘంటా పదంగా చెప్పు చీరాల నియోజక వర్గ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు..

**చీరాల అభివృద్ధికి తెచ్చిన నిధులు.**

చీరాల శాసన సభ్యులుగా మాల కొండయ్య ఎన్నికైన ఈ తక్కువ కాల వ్యవధిలోనే నియోజక వర్గంలోని బోయిన వారి పాలెం నుంచి కుంకలమర్రు వరకు రహదారి నిర్మాణానికి రూ8.50కోట్లు తెచ్చారు .చీరాల ఓడరేవు నుంచి పొట్టి సుబ్బయ్యపాలెం వరకు రూ 8కోట్లు తెచ్చారు.చీరాల మునిసిపాలిటీ అభివృద్ధికి అరవై ఐదు లక్షల పైచిలుకు నిధులు తెచ్చారు .నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల రోడ్ల కు ఎంజిఎన్ ఆర్ఈజిఎస్ ఫండ్ షుమారుగా ఐదు కోట్ల రూపాయలు తెచ్చి గ్రామాలకు కొత్త కళ తీసుకొస్తున్నారు ..

వ్యవసాయంలో పాడి పై బ్రతికే రైతులకు గోకులం పథకం ద్వారా కోటి పది లక్షల పైచిలుకు నిధులు అందించారు...

**నియోజక వర్గ అభివృద్ధికి అసెంబ్లీలో గళం.**

ఇప్పటికే రాష్ట్ర అసెంబ్లీలో చీరాల నియోజక వర్గ ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు చేనేత క్లస్టర్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి నివేదించారు.. అలాగే నియోజకవర్గంలో ఉన్న ఇరవై నాలుగు పంచాయతీల రైతుల నీటి కష్టాలు తీర్చేందుకు గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ఇరిగేషన్ ప్రాజెక్టుల ఆధునీకరణకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నీ కోరారు...



**చీరాల నియోజక వర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి పంపిన నివేదికలు..**

చీరాల మునిసిపాలిటీ అభివృద్ధికి 67కోట్లు మంజూరు చేసి పట్టణ అభివృద్ధికి సహకరించాలని పంచాయతీలలో రోడ్లకు కోటి ఎనభై లక్షలు మంజూరు చెయ్యాలని,పంచాయతీ రాజ్ శాఖ కు నివేదికలు పంపించారు..పట్టణ ప్రాంతంలో ఆర్ అండ్ బి రహదారుల నిర్మాణానికి నాలుగు కోట్ల ఎనభై లక్షలు, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ భవనానికి నలభై లక్షలు,డ్రైయినేజీ భవనం నిర్మాణానికి మూడు కోట్ల యాభై లక్షలు,కుందేరు ఆధునీకరణకు ఎనభై ఐదు కోట్లు నియోజక వర్గ ప్రజల మంచినీటి వసతికి అరవై ఐదు కోట్లు,ఇరిగేషన్ పనులకు కోటి రూపాయలు మంజూరు చెయ్యాలని ఇవేకాక ఇరిగేషన్ సబ్ డివిజన్ ఆఫీస్,సెక్షన్ ఆఫీసు నిర్మాణానికి కోటి అరవై లక్షలు మంజూరు చెయ్యాలని కోరారు...

**పెండింగ్ లో ఉన్న 14వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చెయ్యాలి..**

చీరాల నియోజక వర్గంలో గత ప్రభుత్వ హయంలో పంచాయతీలలో జనరల్ బాడి ఎన్నికలు నిర్వహించలేదు.. అందు కారణంగా పంచాయతీల అభివృద్ధి కుంటుపడింది..మొత్తం ఇరవైనాలుగు పంచాయతీలలో రామన్న పేట పంచాయతీకి మాత్రమే ఎన్నికలు నిర్వహించగా మిగిలిన పంచాయతీలలో ప్రత్యేక అధికారులతో కాలం గడిపారు..అందువలన పంచాయతీలకు రావలసిన 14త్ ఫైనాన్స్ నిధులు మొత్తం ఆగిపోయి పంచాయతీల అభివృద్ధి కుంటుపడింది..ప్రస్తుతం ఎమ్మెల్యే మాలకొండయ్య పెండింగ్ లో ఉన్న నిధులు మొత్తం కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడునీ కోరారు..

**ప్రజలకు అందుబాటులో**

చీరాల నియోజకవర్గంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని,ఆపదలో ఉన్నవారికి సిఎం రిలీఫ్ ఫండ్ లు అందిస్తూ ప్రజా ప్రభుత్వంలో ప్రజల పక్షాన నిలబడుతున్నారు..

**క్రమ శిక్షణతో పార్టీని తీర్చిదిద్దుతు..**

రాష్ట్ర రాజకీయాలలో చీరాల రాజకీయం ప్రత్యేకమేనని ఖచ్చితంగా చెప్పి తీరాలి ఇక్కడ పార్టీల రాజకీయాలు పోయి వ్యక్తిగత రాజకీయాలు నడుస్తున్నాయి ..అధికారం ఎటు ఉంటే అటు నాయకులు పార్టీ మారి పార్టీకోసం పనిచేసిన కార్యకర్తలను పార్టీకి దూరం చేస్తూ ఉంటారు ఇటువంటి పరిస్థితుల్లో చీరాల రాజకీయాలు అవపోసన పట్టిన ఎమ్మెల్యే మాలకొండయ్య మొదటి ప్రాధాన్యత పార్టీకి ఇస్తూ పార్టీలో వలసలను నియంత్రిస్తూ పార్టీ కష్టకాలంలో పని చేసిన కార్యకర్తలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు..గెలిచిన మొదటి ఆరు నెలల్లో చీరాల నియోజక అభివృద్ధికి ఇన్ని నిధులు తెచ్చారంటే రానున్న మిగిలిన కాలంలో చీరాల ను అభివృద్ధిలో పరిగెత్తించడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు..

## లోక కళ్యాణం కోసం అమ్మవారికి పూజలు: నందమూరి రామకృష్ణ



**విజయవాడ,(**రాయల్ జర్నలిజం:అమ్మలగన్న అమ్మ ఆశీస్సులు తోడై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, అన్ని రంగాలలో సమగ్ర అభివృద్ధి సాధించాలని, అన్న ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ ఆకాంక్షించారు. శక్తిస్వరూపిణి, సర్వలోకాలకు ఆది దేవత అయిన దుర్గామాతను శరణు వేడుతూ ఆదివారం బెజవాడ కనకదుర్గమ్మ ఆలయంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి తో కలసి అమ్మకు ప్రత్యేక విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నంద రామకృష్ణ మాట్లాడుతూ... కష్టకాలంలో అమ్మను శరణు వేడితే, అన్నింటికీ పరిష్కారాలు లభిస్తాయని, లోక కళ్యాణం కోసం అమ్మవారిని పూజించడం మన పూర్వీకుల నుండి వస్తున్న సంప్రదాయం అన్నారు. గత పాలకుల వైఫల్యాలు రాష్ట్రానికి పెను శాపంగా మారి, రాష్ట్రం మరింత వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్న తరుణంలో, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు వేయడం ముదావహమన్నారు. ప్రజలందరి విశ్వాసం, మద్దతుతో కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ను తిరిగి స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చి దిద్దగలదని ఆశ భావం వ్యక్తం చేశారు. ఆంధ్రుల ఆత్మగౌరవ నినాదంతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ, ప్రపంచ స్థాయి నగరంగా అమరావతిని తీర్చిదిద్ది, రాష్ట్ర ప్రజల పట్ల తనకున్న నిబద్ధతను చిత్తశుద్ధిని చాటుకో గలదన్నారు. గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం అమ్మవారిని పూజించడం ద్వారా, ప్రకృతి సమతుల్యత, శాంతి, మరియు సర్వమానవుల శ్రేయస్సు సిద్ధిస్తాయని, అమ్మవారి అనుగ్రహంతో రాష్ట్రం అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కుతుందని తన ప్రగాఢ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అమ్మవారి పూజ ద్వారా సంపద, శాంతి, మరియు సుఖసంతోషాలు ఆంధ్ర ప్రదేశ్ ప్రజలందరికీ లభించాలని తన ఆకాంక్షను వెల్లడించారు. ప్రజా ప్రభుత్వంగా ఆవిర్భవించిన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రజలందరి ఆకాంక్షలను నెరవేర్చుతూ ముందుకు సాగుతోందని, ఈ ఐదేళ్లు రాష్ట్రానికి స్వర్ణ యుగం లాగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు పేరేపి ఈశ్వర్, ఆంధ్రప్రదేశ్ గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరాం ప్రసాద్ , వల్లూరు కిరణ్, సాయి జ్యోతి , మహేందర్ రెడ్డి, బీసీ సెల్ అధికార ప్రతినిధి అశోక్ కుమార్ మరియు తదితర ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా




**విజయవాడ,** తాను ఈ స్థాయికి రావడానికి కారణం మీ అందరి ఆదరాభిమానాలే కారణమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ అన్నారు. తుమ్మలపల్లి కళా క్షేత్రం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, మైనారిటీల ఆత్మ బంధువు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా అనునిత్యం ముఖ్యమంత్రి అప్పజెప్పిన బాధ్యతను నెరవేరుస్తానన్నారు. తన తల్లిదండ్రుల ప్రార్థనలు, అల్లా దీవెనలు నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చాయన్నారు. నేను మదరాసా లో చదువుకున్నానని, గత ప్రభుత్వం మదరాసాలను నిర్వహణను సరిగా నిర్వహించలేదన్నారు. మా అధ్యక్షుడు ఇచ్చిన ఆదేశాలను దేవుడి దయతో పాటిస్తున్నానన్నారు. మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ద్వారా నేను మైనార్టీలకు దగ్గరగా ఉంటూ ప్రభుత్వం అందించే పథకాలను అందిస్తానన్నారు. అర్హులకు తప్పకుండా పథకాలకు దక్కుతాయని, నా జీవితం పేద మైనార్టీ కుటుంబాలకు అంకితమన్నారు. అంతేకాకుండా లబ్ధిదారులను గుర్తించడానికి అవసరమైతే నేనే వారి దగ్గరకు వచ్చి వారికి తగు న్యాయం చేస్తానన్నారు. నాకు చైర్మన్ పదవిని ఇచ్చిన ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్ కు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. మంత్రి లోకేష్ స్ఫూర్తిగా.. ఇప్పటి నుండి నన్ను కలవటానికి వచ్చేవారు బొకేలు, షాలువాలు కాకుండా పెన్నులు, పెన్సిళ్లు, నోట్ బుక్స్ తెస్తే వాటిని తీసుకెళ్లి



మంత్రికి అందిస్తానన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనార్టీ సంక్షేమ శాఖ సలహాదారు మహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ ఆయన శ్రమే ఆయనకు చైర్మన్ పదవి రావడానికి కారణమైందన్నారు. నిజాయితీకి పట్టం కట్టేలాగా రాజకీయాలు ప్రక్షాళన జరగాలని ముస్తాక్ అహ్మద్ బలంగా నమ్ముతారన్నారు. రాష్ట్రంలోని 70 కి పైగా శాసనసభ నియోజకవర్గాల్లో ఆయన పర్యటించారన్నారు. మైనార్టీల్లోని పేదరికాన్ని దూరం చేయడానికి కృషి చేయాలన్నారు. మొదటిసారి స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు మైనార్టీల కోసం ఫైనాన్స్ కార్పొరేషన్ ను కోటి రూపాయలతో ఏర్పాటు చేశారన్నారు. మైనార్టీలకు సబ్సిడీలతో పథకాలు, వడ్డీలేని రుణాలు అందించాలన్నారు. స్వయం ఉపాధి కోసం మైనార్టీ మహిళలకు టైలరింగ్, బ్యూటీషియన్ తదితర కోర్సుల్లో శిక్షణ అందించాలన్నారు. శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ, మైనార్టీల కోసం ప్రత్యేక శ్రద్ధ కనపరచిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కరేనన్నారు. ముఖ్యమంత్రి మైనార్టీల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచిస్తారన్నారు. నేను పార్లమెంటు సభ్యునిగా పనిచేసిన కాలంలో కూడా ముస్లింలకు, క్రిస్టియన్స్ కు అనేక నిధులను అందించానన్నారు. శాసనసభ్యులు నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి భారీ మెజార్టీతో 164 సీట్లను ప్రజలు అందించారన్నారు. పనిచేసిన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి న్యాయం చేస్తారనడానికి ఇదే నిదర్శనమన్నారు. మైనార్టీ నాయకుడిగా ముస్తాక్ అహ్మద్ అనేక అవమానాలు అనుభవించారని అందుకు తగ్గ ఫలితం చైర్మన్ పదవేనన్నారు. మైనార్టీ వర్గాలకు పథకాలు అందించి వారికి చేరువ అయినప్పుడే ముఖ్యమంత్రి ఆశించిన ఫలితం నెరవేరుతుందన్నారు.పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగుల్ మీరా మాట్లాడుతూ ఇస్లాం అంటే సమానత్వం అని కొనియాడారు. రాష్ట్రంలో ఉన్న మైనార్టీలు అందరూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వెంటే నిలబడ్డారన్నారు. ముస్లిమ్ ల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసారన్నారు. ముస్లిం మైనార్టీల మనోభావాలకు రక్షణ కల్పించిన వ్యక్తి ముఖ్యమంత్రి అని అన్నారు. తొలుత స్వర్గీయ ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు అర్పించారు.. అనంతరం రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ యాకూబ్ చైర్మన్ గా మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు.. కార్యక్రమంలో అభిమానులు, నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ప్రతి ఇల్లూ సూర్య ఘర్ కావాలి

**విజయవాడ,:** ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన (సౌర విద్యుత్) పథకం అమలుతో జిల్లాలోని ప్రతి ఇల్లూ సూర్య ఘర్ కావాలని.. ఆర్థిక చేయూతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కీలకమైన ఈ పథకం ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం-జిల్లాస్థాయి కమిటీ (డీఎల్సీ) సమావేశం జరిగింది. ఇందులో ఏపీ సీపీడీసీఎల్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో పాటు వివిధ ఏజెన్సీల ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ, ఈ ఏడాది ఫిబ్రవరి 13న ప్రధాని ప్రారంభించిన పీఎం సూర్యఘర్ ద్వారా ఇంటి పైకప్పుపై రాయితీతో, అతి తక్కువ ఖర్చుతో సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకొని కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చని.. అదే విధంగా వికసిత్ భారత్ 2047, స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాల సాధనకు పునరుత్పాదక ఇంధన వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ప్రధానమని, ఈ నేపథ్యంలో పీఎం సూర్యఘర్ రిజిస్ట్రేషన్లను వేగవంతం చేయాలని సూచించారు. రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ. 78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రాయితీ మినహా మిగిలిన రూ. 1,02,000ను తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందొచ్చన్నారు. వినియోగ అవసరాన్నిబట్టి 1కేడబ్ల్యూ, 2కేడబ్ల్యూ ప్యానళ్లను కూడా ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. తొలుత ఇతరుల్లో స్ఫూర్తినింపేలా స్వయం సహాయక సంఘాల మహిళలుబీ గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు, వివిధ శాఖల ఉద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకునేలా తోడ్పాటునందించాలన్నారు. ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. సొంత ఇల్లు ఉండి, కరెంట్ కనెక్షన్ ఉన్నవారెవరైనా %షషష.జూఎంబతీఖుస్త్ర ష్ట్రఘతీ.స్త్ర శీజ.ఱఅ% ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చన్నారు. ఈ నెల 14 నుంచి 20 వరకు జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాల నేపథ్యంలో పీఎం సూర్యఘర్‌పై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.**అయిదు ఆదర్శ సౌర గ్రామాల గుర్తింపు:** జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జిల్లాస్థాయి కమిటీ (డీఎల్సీ) సమావేశంలో జిల్లాలో బూదవాడ (జగ్గయ్యపేట), వెల్వడం (మైలవరం), పరిటాల (కంచికచర్ల), కంభంపాడు (ఎ.కొండూరు), షేర్ మహమ్మద్ పేట (జగ్గయ్యపేట) గ్రామాలను ఆదర్శ సౌర గ్రామాలుగా గుర్తించారు. దేశంలో సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా అయిదు వేలకు పైబడి జనాభా ఉన్న గ్రామాలను గుర్తించి, ఆదర్శ సౌర గ్రామాల కాంపొనెంట్‌ను అమలుచేస్తున్నారు. ఈ గ్రామాల్లో పునరుత్పాదక ఇంధన వినియోగంలో పోటీతత్వాన్ని పెంచి, త్వరితగతిన 100 శాతం లక్ష్యాన్ని చేరుకున్న గ్రామాలకు రూ. కోటి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం అందుతుంది. సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఈ ఎ.మురళీమోహన్, నోడల్ అధికారి ఎం.భాస్కర్, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీపీవో పి.లావణ్య కుమారి, ఎన్ఆర్ఈడీసీఏపీ కోఆర్డినేటర్ మురళి, ఏపీసీపీడీసీఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాందారి హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు



ఏలూరు,రాయల్ జర్నలిజం డిసెంబర్ 9:ఏలూరు నగరంలో నూతనంగా కాందారీ హోటల్ ను ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి, దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ లు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ ఆవరణలో ఎమ్మెల్యేలు ఇరువురు కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అతిరథ మహారాజులైన శాసనసభ్యులు ఇరువురు ఆహ్లాదకర వాతావరణంలో హోటల్ నందు అల్పాహారాన్ని స్వీకరించారు. ఈ హోటల్ దినదిన ప్రవర్ధమానమై ఆర్థిక ప్రగతి సాధించాలని కోరారు. శాసనసభ్యుల వెంట పలువురు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మందు షాపులను తొలగించాలని, భద్రత లేదంటున్న మహిళలు..



సీతానగరం రాయల్ జర్నలిజంమండల కేంద్రమైన సీతానగరంలోని పంచాయతీ పరిధిలోని శెట్టి బజ్జీల పేటలో ఉన్న మందు షాపును తొలగించాలంటూ మహిళలు నిరసన చేపట్టారు .ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ శెట్టి బజ్జీల పేట వీధి ప్రారంభంలో బ్రాంది షాప్ ఏర్పాటు చేయడం వల్ల మాకు ఈ రోడ్డు నుంచి రాకపోకలు సాగించాలంటే భయాందోళన కలుగుతున్నాయని అన్నారు పాఠశాలకు కళాశాలకు వెళ్లే ఆడపిల్లలు ఉన్నారని ,నిత్యం ఈ దుకాణం వద్ద పురుషులు సంచారం ఉండటంతో మా పిల్లలకు భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ దుకాణం ఇక్కడ ఏర్పాటు చేయవద్దు అంటూ అధికారులకు మొరపెట్టుకున్న మా చేతుల్లో ఏమీ లేదు మేము ఏమీ చేయలేము అంటూ చెప్పారు అని అన్నారు .వెంటనే ఈ బ్రాందీ షాపు ఎక్కడనుండి తొలగించి మాకు మా పిల్లలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. నివాసాలు ఉండే చోట బ్రాందీ షాప్ కు ఏ విధంగా అధికారులు అనుమతులు జారీ చేశారు అని ప్రశ్నించారు, ఏది కోణం ఎక్కడ నుండి తొలగించి ఊరు బయట ఏర్పాటు చేసుకోవాలని అన్నారు ,అధికారులు నాయకులు మాకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో బైర్రాజు రాజ్యలక్ష్మి ,బైర్రాజు అరుణ, తోలేటి మాధవి ,పిల్లి నీలవేణి , పిల్లిపుష్ప ,పిర్లపాటి పద్మ తదితరులు పాల్గొన్నారు.వైర్ రాజు రాజ్యలక్ష్మి

# మామిడికి పంటల భీమా కల్పిస్తున్న ప్రభుత్వం

## జిల్లా ఉద్యాన శాఖాధికారి రామ్మోహన్



ఏలూరు రాయల్ జర్నలిజం డిసెంబర్ 9 :జిల్లాలో సుమారుగా 35 వేల ఎకరాల మామిడి పంట సాగులో ఉందని, ప్రతి సంవత్సరం మామిడికి ప్రతికూల వాతావరణ పరిస్థితుల వలన రైతులు ఎక్కువగా నష్టపోతున్నారని, రైతులను ఆదుకోవడం కోసం మొట్ట మొదటిసారిగా మామిడి పంటకు ప్రభుత్వం పంట భీమాను కల్పిస్తున్నదని జిల్లా ఉద్యాన శాఖాధికారి ఎస్.రామ్మోహన్ తెలిపారు. ఈ భీమా కింద ఎకరానికి రూ.45,000 నష్టపరిహారం పొందవచ్చని, ఇందుకు గాను రైతులు ఈ పంటలో కచ్చితంగా పంట నమోదు చేసుకొని ఉండాలని, ఇందుకోసం మామిడి రైతులందరూ ఎకరానికి రూ.2,250/- ప్రీమియం చెల్లించాల్సివుంటుం దన్నారు. ప్రీమియం చెల్లించుటకు డిసెంబర్ 15 ఆఖరి తేది అని ఆయన ఉద్యాన రైతులకుతెలిపారు. భీమా పొందుటకు మీ దగ్గరలో ఉన్న బ్యాంకు / సీఎస్సి (కామన్ సర్వీస్ సెంటర్ రాజీవ్ 8897991219, కిరణ్ 7989111211) (మీ సేవ) మరియు రైతులు నేరుగా పిఎమ్ఎఫ్ బివై పోర్టల్ (%షషష.జూఎటఎఎ.స్త్ర.శీఙ.ఱఅ%) నందు మొబైల్ ద్వారా కూడా ప్రీమియం చెల్లించవచ్చు నన్నారు.కావలసిన పత్రాలు:బ్యాంకు అకౌంట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, భూమిపాస్ బుక్కు జిరాక్స్ మరియు పంట వేసినట్లు ధృవీకరణ పత్రము (%వాయూ/ఎనూ/ఋయూ%) కి ఇవ్వాలన్నారు.భీమా చేయబడు అంశాలుఅకాల/అధిక వర్షపాతం సమయంలో బీమా వర్తించు సమయం 15/12/2024- 28/02/2025 మరియు చీడపీడల వాతావరణం (ముసురు / తేమ)ఉష్ణోగ్రతలో వ్యత్యాసం సమయాల్లో 01/01/2025 15/03/2025,అధిక గాలి వేగం సమయాల్లో 01/03/2025 నుంచి 31/5/2025 అని పేర్కొన్నారు. నష్టపరిహారం అంచనా:15/12/24 నుండి 31/05/25 సంవత్సరకాలం మధ్యన అధిక వర్షపాతం, గాలిలో తేమశాతం, వాతావరణంవ్యత్యాసం మరియు అధిక గాలివేగం సంబంధించిన పరిమాణాలను మండల స్థాయిలో గల "ఆంధ్రప్రదేశ్ స్టేట్‌డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ" (ఏపీఎస్ డిపిఎస్ ) వాతవరణ పరికరాల సమయంలో లెక్కించి, దానిని ఈ పథకంలో ముందుగా పొందుపరచబడిన పరిమాణాలలో సరిపోల్చినపుడు వచ్చిన తేడా ఆధారంగా నష్టపరిహారం చెల్లిస్తారని ఉద్యాన రైతులకు ఆయన తెలియచేసారు.

# పిజిఆర్ఎస్‌లో 219 అర్జీలు స్వీకరణ..



ఏలూరు,,రాయల్ జర్నలిజం డిసెంబర్ 9: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (మీకోసంలో) అందిన అర్జీలకు సంబంధించి అర్జీదారులకు సత్వర పరిష్కారం అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అర్జీదారుల నుంచి 219 ధరఖాస్తులు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, డిప్యూటీ కలెక్టర్లు, కె. భాస్కరరావు, ఎం. ముక్కంటి లతో కలిసి ప్రజల నుండి పిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజలు పిజిఆర్ఎస్ లో సమర్పించే అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరచి పూర్తిగా తన పరిష్కరించాలన్నారు. స్వీకరించిన వినతులను సంబంధిత శాఖల అధికారులు విచారణ చేపట్టి సత్కర్ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. పరిష్కార వ్యవస్థలో అందిన ధరఖాస్తులను నిర్ధేశించిన సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుదారులు విజ్ఞప్తులను అధికారులు క్షుణంగా పరిశీలించి రీఓపెనింగ్ లేకుండా చూడాల్సిన భాద్యత అధికారులపై ఉందన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలు సత్వర పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. జిల్లాలో నిర్వహించే రెవిన్యూ సదస్సులను పటిష్ట ప్రణాళికతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ సదస్సుల నిర్వహణ పరివేక్షణకు ఆయా మండలాలకు నిర్ధేశించిన నోడల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో సదస్సులను విజయవంతంగా నిర్వహించాలన్నారు. రెవిన్యూ సమస్యలు లేని గ్రామాలుగా ప్రకటించేలా సదస్సులు నిర్వహణ ఉండాలన్నారు.

అందిన అర్జీల్లో కొన్ని : ముదినేపల్లి మండలం అల్లూరు కు చెందిన వర్రే శ్రీనివాసరావు తమ భూమిని సర్వే నెంబరు ద్వారా విడగొట్టి సబ్ డివిజన్ కు చర్యలు తీసుకోవాలని కోరారు. దెందులూరు మండలం జోగన్నపాలెం కు చెందిన గారపాటి శ్రీనివాసరావు అర్జీ నిస్తూ స్థలం సరిహద్దులు చూపించవలసివుందని తమ భూమి రీ సర్వే అవడంతో ఈ ఖాతాకు ఎఫ్ లైన్ చూపించడం లేదని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. టి. నర్సాపురం మండలం శీతంపేటకు చెందిన మారుమూడి అన్నమ్మ అర్జీనిస్తూ తమ తల్లిఇచ్చిన ఇంటి స్థలంలో ఇంటి నిర్మాణానికి తమ సోదరుడు అడ్డుకుంటున్నాడని ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఏలూరు తూర్పు వీధికి చెందిన కాశీ గంగారత్నం అర్జీనిస్తూ భూమి వ్యవసాయానికి ఉపయోగిస్తున్న రిజిస్ట్రేషన్ శాఖలో అర్బన్ నివాస భూమిగా పరిగణించి అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని ఈ విషయంపై పరిశీలన చేసి వ్యవసాయ భూమిగా పరిగణించాలని కోరారు. పెదపాడు మండలం కొనిక గ్రామానికి చెందిన గంపా వెంకటేశ్వరరావు అర్జీనిస్తూ 5 ఎకరాల చేపల చెరువు కలిగిన తనలాంటి రైతులకు విద్యుత్ సబ్సీడి ఇవ్వాలని కోరారు. ఆగిరిపల్లికి చెందిన చెనుమోలు బాబూరావు అర్జీనిస్తూ మినీ గోకులం ఏర్పాటుకు రుణం గేదెలను మంజూరు చేసిన పొజీషన్ సర్టిఫికెట్ ఇవ్వాల్సిందని ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో 36 కేంద్రీయ విద్యాలయాలు, 15 జవహర్ నవోదయ విద్యాలయాలు పనిచేస్తున్నాయి

**- కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి వెల్లడి**

**- ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా బదులిచ్చిన కేంద్ర మంత్రి**



ఢిల్లీ/ ఏలూరురాయల్ జర్నలిజండిసెంబర్ 9: కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కెవిఎస్) సమాచారం మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా 8 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందాయని, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 36 కేంద్రీయ విద్యాలయాలు, 15 జవహర్ నవోదయ విద్యాలయాలతో సహా దేశవ్యాప్తంగా 1253 కేంద్రీయ విద్యాలయాలు, 653 నవోదయ విద్యాలయాలు పనిచేస్తున్నాయని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి ప్రకటించారు.కేంద్రీయ విద్యాలయాలు (కెవి), జవహర్ నవోదయ విద్యాలయాలు (జెఎన్‌వి) ఏపీతో పాటు దేశవ్యాప్తంగా ఎన్ని పనిచేస్తున్నాయని, కొత్తగా ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో సోమవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి లికిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.రక్షణ, పారా-మిలటరీ సిబ్బంది, సెంట్రల్ అటానమస్ బాడీలు, సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్‌లు , సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్‌తో సహా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లల విద్యా అవసరాలు తీర్చడానికి కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని మంత్రి బదులిచ్చారు.నవోదయ విద్యాలయ పథకంలో భాగంగా దేశంలోని ప్రతి జిల్లాలో ఒక నవోదయ విద్యాలయాన్ని ప్రారంభించాలని భావిస్తున్నామని, వంద శాతం పట్టణ జనాభా ఉన్న ఆరు జిల్లాలు కాకుండా, ఈ పథకాన్ని ఆమోదించిన రాష్ట్రాలు, అన్ని జిల్లాలు (31.05.2014 నాటికి) ఈ పథకం పరిధిలోకి వచ్చాయని, కొత్తగా నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయడం కూడా నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, శాశ్వత భవనాల నిర్మించడానికి అవసరమైన భూమి సేకరణ, తాత్కాలిక అద్దె భవనాలు, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సుముఖతపై విద్యాలయ ఏర్పాటు ప్రక్రియ ఆధారపడి ఉంటుందని మంత్రి తెలిపారు.జవహర్ నవోదయ విద్యాలయాలు దేశవ్యాప్తంగా ఆరు జిల్లాల్లో ఏర్పాటు చేయలేదని, వాటిలో సెంట్రల్ ఢిల్లీ, న్యూఢిల్లీ , ముంబై (మహారాష్ట్ర), ముంబై సబ్-అర్బన్ (మహారాష్ట్ర), హైదరాబాద్ (తెలంగాణ), కోల్‌కతాలో (పశ్చిమ బెంగాల్) ఉన్నాయని, తమిళనాడు రాష్ట్రంలోని 38 జిల్లాల్లో ఇంకా నవోదయ విద్యాలయ పథకాన్ని ఆమోదించలేదని మంత్రి పేర్కొన్నారు.

# విద్యార్థులు లక్ష్యం దిశగా అడుగులు వేయాలి: ఎంపీడీవో, తాసిల్దార్




అనపర్తిరాయల్ జర్నలిజం విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి ప్రత్యేకమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఆ లక్ష్యాన్ని సాధించడానికి అడుగులు వేయాలని అనపర్తి ఎంపీడీవో రామకృష్ణారెడ్డి, అనిల్ కుమార్లు పేర్కొన్నారు .రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని లక్ష్మీ నరసాపురం గురుకుల పాఠశాల లోని శనివారం నిర్వహించిన మెగా పేరేంట్స్ సమావేశం ప్రిన్సిపల్ వి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. వారు మాట్లాడుతూ తాను ఎంచుకున్న రంగంలో లక్ష్యాలను సాధించే దిశగా విద్యార్థుల ఉజ్వల భవిష్యతు పునాదులు వేసే విధంగా ఆలోచనలు చేయాలన్నారు. ఈ సందర్భంగావిద్యార్థులు, తల్లి దండ్రులతో సమావేశమై పాఠశాల పరిస్థితులను, ఉపాధ్యాయుల పనితీరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పిల్లల చదువులపై తల్లిదండ్రుల్లో జవాబుదారీతనం పెరగాలన్నారు.విద్యార్థులందరికీ హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డు పంపిణీని తల్లిదండ్రులు సమక్షంలో అందజేశారు. ప్రిన్సిపల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ చదువుతో పాటు వారి ప్రతిభను తెలియజేసే సమగ్ర ప్రగతి ప్రోగ్రెస్ కార్డు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఇంతవరకు ఈ విధానం ప్రైవేటు పాఠశాలల్లో మాత్రమే ఉందన్నారు. ఎప్పటికప్పుడు తల్లిదండ్రులుపిల్లల ప్రతిభను గమనిస్తూ ప్రోగ్రెస్ కార్డులపైతల్లితండ్రులు సంతకాలు చేసి పంపించాలన్నారు. చైర్మెన్ కె. రాజారావు, వైస్ చైర్మన్ దేవి, సభ్యులు హాజరయ్యారు. మగ వాళ్ళ కు టగ్ ఆఫ్



వార్ పోటీలు, మహిళలకు మ్యూజికల్ చైర్, రంగోలి పోటీలు నిర్వహించారు. విద్యార్థులు, పూర్వ విద్యార్థులుపాల్గొన్నారు. విద్యార్థులుతల్లిదండ్రులుతల్లులు ఏర్పాటు చేసిన వంటల కార్యక్రమంలో రుచికరమైన మధ్యాహ్న భోజనం ఏర్పాటు లోబూరెలు తోవిందు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమం నిర్వహించడం పట్ల ప్రిన్సిపాల్, సిబ్బంది మరియు విద్యార్థులను తహసిల్దార్, ఎంపీడీవోలుఅభినందించారు. విద్యార్థులు వేసిన డాన్స్ ప్రోగ్రామ్ అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసపురం పంచాయతీ సెక్రెటరీ, అనపర్తి ఏఎస్ఐ, పాఠశాల సిబ్బంది మరియు ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, సిసిర్ కుమార్ ,వై.లక్ష్మణకుమార్, వెంకటరమణపాల్గొన్నారు.





రాయల్ జర్నలిజం ద్వైభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# తెలుగు రాష్ట్రాల అయ్యప్ప భక్తుల కోసం 34 ప్రత్యేక రైళ్లు.. ఈ రూట్‌లోనే, టికెట్స్ బుక్ చేస్కోండి



అమరావతి :తెలుగు రాష్ట్రాల శబరిమల అయ్యప్పస్వామి దర్శనానికి వెళ్లే భక్తుల కోసం దక్షిణ మధ్య రైల్వే మరికొన్ని రైళ్లను ఏర్పాటు చేసింది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల నుంచి ప్రత్యేక రైళ్లను నడుపుతోన్న రైల్వే అధికారులు.. భక్తుల రద్దీ దృష్ట్యా తాజాగా మరో 34 రైళ్ల సర్వీసులు ఏర్పాటు చేస్తున్నారు. రైళ్ల నంబర్లు, సర్వీసులందించే తేదీలు ఇలా ఉన్నాయి. అయ్యప్ప భక్తులు గమనించాలన్న రైల్వే అధికారులు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ముఖ్యమైన గమనిక. అయ్యప్ప భక్తుల కోసం తెలుగు రాష్ట్రాల నుంచి మరికొన్ని రైళ్లను నడుపుతోంది. శబరిమలకు ఇప్పటికే పలు రైళ్లు నడుపుతోన్న దక్షిణ మధ్య రైల్వే.. తాజాగా జనవరిలో ప్రత్యేకంగా 34 అదనపు సర్వీసులు నడపాలని నిర్ణయం తీసుకుంది. జనవరి 3 నుంచి ఫిబ్రవరి 1వరకు ఈ ప్రత్యేక రైళ్లు సర్వీసులు పట్టాలెక్కనున్నాయి. హైదరాబాద్ - కొట్టాయం, కొట్టాయం - సికింద్రాబాద్, మౌలాలి - కొట్టాయం, కాచిగూడ - కొట్టాయం, మౌలాలి - కొల్లం మధ్య రైళ్లు నడవనున్నాయి. రైలు నంబర్ 07155 - కాకినాడ టౌన్ నుంచి కొల్లం జనవరి 6, 13 తేదీల్లో నడుస్తాయి. రైలు నంబర్ 07157 - నర్సాపూర్ నుంచి కొల్లం జనవరి 20, 27 తేదీల్లో నడుస్తాయి.మౌలాలి-కొట్టాయం - సికింద్రాబాద్ (07167/07168) ప్రత్యేక రైళ్లు అందుబాటులో ఉంటాయి. ఈ రైలు తెలంగాణలోని.. చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడలో ఆగుతాయి. ఏపీలోని నడికుడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంటలో ఆగుతాయి. అలాగే కాట్పాడి, జోలర్‌పెట్టై, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూర్, పాలక్కడ్, త్రిశ్శూర్, అలువ, ఎర్నాకుళం, ఎట్టుమానూర్ స్టేషన్ల మీదుగా రాకపోకలు సాగించనున్నాయి. ఈ రైళ్లు శుక్ర, శనివారాల్లో రాకపోకలు సాగించనున్నాయి.కాచిగూడ -కొట్టాయం- కాచిగూడ (071/07170) ప్రత్యేక రైలు ్ల నడవనున్నాయి. ఈ రైళ్లు తెలంగాణలోని మల్కాజ్‌గిరి, చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడలో ఆగుతాయి. ఏపీలోని నడికుడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంటలో ఆగుతాయి. అలాగే కాట్పాడి, జోలర్‌పెట్టై, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాలక్కడ్, త్రిశ్శూరు, అలవు, ఎర్నాకుళం, ఎట్టుమానూర్ స్టేషన్లలో ఆగుతాయి. ఈ రైళ్లు ఆది, సోమ వారాల్లో సర్వీసులు అందుబాటులో ఉంటాయి.మౌలాలి-కొల్లం-మౌలాలి (07170/07172) ప్రత్యేక రైళ్లు తెలంగాణలోని భువనగిరి, జనగామ, కాజీపేట, వరంగల్, కేసముద్రం, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మంలో ఆగుతాయి. ఏపీలోని విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంటలో ఆగుతాయి. కాట్పాడి, జోలార్‌పెట్టై, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పొడన్నూరు, పాలక్కాడ్, త్రిశ్శూరు, అలవు, ఎర్నాకుళం, ఎట్టుమానూర్, కొట్టాయం, చెంగనస్సేరి, తిరువల్ల, చెంగన్నూర్, కాయంకుళం స్టేషన్లలో ఆగుతాయి. ఈ రైళ్లు శని, సోమవారాల్లో రాకపోకలు కొనసాగిస్తాయి.హైదరాబాద్ - కొట్టాయం - సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు (07065/07066) తెలంగాణలోని బేగంపేట, లింగంపల్లి, శంకర్‌పల్లి, వికారాబాద్, తాండూరులో ఆగుతాయి. సేలం, సులేహల్లి, యాద్గిర్, కృష్ణ, రాయ్‌చూరులో ఆగుతాయి. ఏపీలోని మంత్రాలయం, ఆదోని, గుంతకల్, గుత్తి, యర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట రైల్వే స్టేషన్‌లలో ఆగుతాయి. కాట్పాడి, జోలర్‌పెట్టై, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూర్, పాలక్కడ్, త్రిశ్శూర్, అలువ, ఎర్నాకుళం టౌన్ స్టేషన్లలో ఆగుతాయి. ఈ రైళ్లు మంగళ, బుధవారాల్లో మొత్తంగా ఎనిమిది సర్వీసులు అందుబాటులో ఉంటాయి. ఈ రైళ్లలో ఏసీ బోగీలతో పాటు స్లీపర్, జనరల్ కోచ్‌లు సైతం ఉంటాయని అధికారులు తెలిపారు. అయ్యప్ప భక్తులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

## ఏపీలో కొత్తగా రెండో రైల్వే లైన్.. ఈ రూట్‌లోనే, రూ.1,871 కోట్లతో పనులు

అమరావతి : ఎన్నో ఎళ్ల నుంచి ఎదురు చూస్తున్న నల్లపాడు-బీబీనగర్ రైల్వే ప్రాజెక్టు పనుల్లో స్పీడు పెరిగింది. ఈ మేరకు అధికారులు పనుల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నా రు. దాదాపు రూ.1,871 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనుల్ని చేపట్టారు. ఈ రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే సికింద్రాబాద్‌కు కనెక్టివిటీ పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. బీబీనగర్ (పగిడిపల్లి) - నల్లపాడు మధ్య రెండో రైల్వే లైను నిర్మాణం, ఎలక్ట్రిక్ పనులపై ప్రధానంగా ఫోకస్ పెట్టారు. ఆంధ్రప్రదేశ్ కొత్తగా రెండో రైల్వే లైన్ పనులు ఊపందుకున్నాయి. నల్లపాడు-బీబీనగర్ రైల్వే ప్రాజెక్టు (ఆరు దశల్లో) పనులు వేగవంతం చేశారు. సుమారు రూ.1,871 కోట్ల అంచనా వ్యయంతో మూడు చోట్ల పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లయ్యాయి. ఈమేరకు నడికుడి - కుక్కడం మధ్య రూ.571 కోట్లతో 47 కి.మీ. పనులు ఈ మధ్యే ప్రారంభించాగా.. కుక్కడం - వెలిగొండ మధ్య 75 కి.మీ పనులను రూ.700 కోట్లతో చేసేందుకు కాంట్రాక్టర్ ఎంపిక కూడా పూర్తయ్యింది. అంతేకాదు నల్లపాడు-బెల్లంకొండ మధ్య రూ.600 కోట్లతో 56 కి.మీ పనులకు టెండర్ల పనులు ప్రారంభమయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లలో కీలకమైన బీబీనగర్ (పగిడిపల్లి) - నల్లపాడు మధ్య రెండో రైల్వే లైను నిర్మాణం, ఎలక్ట్రిక్ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయడంపై ఫోకస్ పెట్టారు.కేంద్రం రూ.2,853 కోట్లతో నల్లపాడు-బీబీనగర్ మధ్య 248 కి.మీ లైను నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మార్గం మొత్తం ఆరు దశల్లో పూర్తి చేయాలని కన్‌స్ట్రక్షన్ చేయాలని నిర్ణయించారు.. ఈ మొత్తాన్ని పూర్తిగా కేంద్రం భరించనుంది. తొలి దశలో కుక్కడం -నడికుడి పనులు ప్రారంభమయ్యాయి.. కుక్కడం - వెలిగొండ పనులను కాంట్రాక్టరుకు అప్పగించగా.. నల్లపాడు-బెల్లంకొండ మధ్య పనుల కోసం టెండర్ల ప్రక్రియ నడుస్తోంది. రెండో రైల్వే లైను నిర్మాణానికి మొత్తం 200 హెక్టార్ల భూమి అవసరమని అంచనా వేయగా.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలో 135 హెక్టార్లు, మిగిలింది తెలంగాణలో ఉంది. రైల్వే అధికారులు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేశారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి ఈ మార్గాన్ని అందుబాటులోకి తేవాలని భావిస్తున్నారు.వాస్తవానికి సికింద్రాబాద్ నుంచి బీబీనగర్ వరకు రెండు లైన్ల రైలు మార్గం అందుబాటులో ఉన్న సంగతి తెలిసిందే. అయితే పగిడిపల్లి స్టేషన్ నుంచి నల్గొండ-మిర్యాలగూడ.. ఇలా నల్లపాడు వరకు ఒక లైను మాత్రమే ఉంది.. ఇదే ప్రధాన సమస్యగా మారింది. ఈ రూట్ (పగిడిపల్లి - నల్లపాడు)లో ఒక రైలు వస్తుంటే మరో బండిని స్టేషన్లో ఆపాల్సిన పరిస్థితులు ఉన్నాయి. అలాగే ట్రాక్ సామర్థ్యంతో పోలిస్తే 140 శాతం రైళ్లు నడుస్తుండగా.. ప్రయాణికుల రద్దీ, అవసరాల దృష్ట్యా ఈ మార్గాన రెండో లైను నిర్మాణానికి ఆమోదం వచ్చింది. మొత్తం 248 కి.మీ లైనుకు రూ.2,853తో గతేడాది ఆమోదం తెలపగా.. డబ్బులు కూడా మంజూరయ్యా యి. కీలకమైన రైల్వే లైన్ కావడంతో వీలైనంత త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఈ రెండో రైల్వే లైను అందుబాటులోకి వస్తే గుంటూరు నుంచి హైదరాబాద్ రూట్‌కు మరింత కనెక్టివిటీ పెరుగుతుందని చెబుతున్నారు.

# తిరుమలలో స్వయంగా రంగంలోకి దిగిన టీటీడీ ఏఈవో..



అమరావతి :టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి తిరుమలలోని లడ్డూ కౌంటర్‌లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అక్కడ టోకెన్ల స్కానింగ్, లడ్డూల జారీ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు ఏఈవో. అలాగే కౌంటర్ల దగ్గర భక్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో సీవీఎస్‌వో శ్రీధర్, డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు. తిరుమలలో ఈనెల 12వ తేదీన చక్రతీర్థ ముక్కోటి నిర్వహిం చనున్నారు. ఈ చక్రతీర్థ ముక్కోటిని ఏటా కార్తిక మాసం శుద్ధ ద్వాదశి నాడు జరుగుతు ంది.తిరుమలలోని లడ్డూ కౌంటర్లో టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా టోకెన్ల స్కానింగ్, లడ్డూల జారీ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. లడ్డూల రుచి, నాణ్యత పెరగడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. టీటీడీ ఈవో, అడిషనల్ ఈవో కొద్దిరోజులుగా తిరుమలలో భక్తుల క్యూలైన్లు, లడ్డూ కౌంటర్లు, అలాగే కొండపై షాపుల్ని ఆకస్మికంగా తనిఖీలు చేస్తున్నారు. అక్కడ భక్తుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు.. అక్కడ సమస్యలపై ఆరా తీస్తున్నారు. ఒకవేళ ఏవైనా సమస్యలు ఉంటే అక్కడే పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు.. స్పాట్‌లోనే ఆదేశాలు జారీ చేస్తున్నారు.ప్రపంచ శాంతి కోసం ఉత్తరప్రదేశ్ అయోధ్యలో శ్రీ రామ జన్మభూమి క్షేత్ర ట్రస్ట్ నిర్వహిస్తున్న శ్రీ మహా నారాయణ దివ్య రుద్ర సహిత శత సహస్ర చండీ విశ్వ శాంతి మహా యాగంలో ఆదివారం టీటీడీ ఈవో జే. శ్యామలరావు దంపతులు పాల్గొన్నారు. ఈ యాగం గత నవంబర్ 18 నుంచి ప్రారంభమై 45 రోజుల పాటు కొనసాగి జనవరి 1వ తేది నాటికి పూర్తవుతుంది. ఈ కార్యక్రమంలో ఈవో దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామీజీని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తిరుమలలోని కంచి మఠంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వామీజీ చైర్మన్ ను ఆశీర్వచనం అందించారు. టీటీడీ నూతన ధర్మకర్తల మండలి ఇటీవల తీసుకున్న నిర్ణయాలను అభినందించారు విజయేంద్ర సరస్వతి. తిరుమల పవిత్రతను కాపాడే విధంగా , భక్తులకు మేలు చేకూరేలా నిర్ణయాలు తీసుకోవడం ప్రశంసనీయమని తెలిపారు. తిరుమలను మరింత సుందర దివ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలని, వేదవిద్య వ్యాప్తికి కృషి చేయాలని చైర్మన్ కు సూచించారు.గీతా జయంతి సందర్భంగా హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో భగవద్గీత కంఠస్థం పోటీలు జరిగాయి. 700 శ్లోకాలు కంఠస్థం వచ్చిన వారిలో రెండు కేటగిరీలలో అనగా 18 సంవత్సరాల వారు ఒక కేటగిరి, 18 సంవత్సరాల పైవారు రెండవ కేటగిరి గాను మరియు 6వ అధ్యాయం ఆత్మ సంయమా మ యోగంలో 6, 7 తరగతి ఒక కేటగిరి గాను, 8,9 తరగతులు రెండవ కేటగిరి గాను పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు టిటిడి విద్యాసంస్థలు, తిరుపతిలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల నుంచి 139 మంది విద్యార్థులు హాజరయ్యారు.6 - 7 తరగతులకు సంబంధించి ప్రథమ విజేత కె. స్వాతి, ద్వితీయ విజేత కె.భూమి, తృతీయ విజేతగా కె.సహస్త నిలవగా, 8-9 తరగతులకు సంబంధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను కె.నందిని, కె.నాగమల్లీశ్వరి, ఎం.వైష్ణవి కైవసం చేసుకోగా, 18 సంవత్సరాలు పైబడిన విద్యార్థుల పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా కె.వి.లక్ష్మీదేవి, ఎం.ఎస్.జ్యోతి, పి.హేమ వెంకట నారాయణ నిలువగా, 18 సంవత్సరాలు లోపు విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా కె.పి.శ్రీముకుంద, జీ.జీవన్ శ్రీనివాస్, ఎం.నీరజ వర్ధన్ నిలిచారు. విజేతలకు ఈ నెల 11వ తేదీ సాయంత్రం తిరుపతి అన్నమాచార్య కళా మందిరంలో బహుమతులను ప్రదానం చేయనున్నారు.

# మోడీకి ఎక్స్ టెన్షన్-రాహుల్‌కు ఎలివేషన్-ఇద్దరికీ మర్చిపోలేని ఏడాది..!



న్యూఢిల్లీ : అతుకుల బొంత ప్రభుత్వాల కాలంలో కేంద్రంలో సుస్థిర ప్రభుత్వాల ఏర్పాటు గగనంగా మారిన వేళ కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రభుత్వ ఏర్పాటుతో ఈ ఏడాది ఎన్డీయే చరిత్ర సృష్టించింది. లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీయే అత్తెసరు గెలుపు సాధించినా చంద్రబాబు, నితీశ్ కుమార్ వంటి మిత్రుల సాయంతో హ్యాట్రిక్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. దీంతో ప్రధానిగా వరుసగా మూడోసారి ఎన్నికయ్యారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ తన యాత్రలతో జనంలోకి విస్తృతంగా వెళ్లి తెచ్చుకున్న ప్రజాదరణతో పార్టీకి జవసత్వాలు నింపడంతో పాటు లోక్ సభలో ప్రతిపక్ష నేత కూడా అయ్యారు.ఈ ఏడాది లోక్ సభ ఎన్నికలకు ముందు ఎన్డీయే గెలుపు నల్లేరుపై నడకేనన్న ప్రచారం సాగింది. ఎందుకంటే అప్పటికే యూపీతో పాటు కీలకమైన హిందీ బెల్ట్ రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కలిగి ఉన్న ఎన్డీయే .. జనవరిలో అయోధ్యలో హిందువుల కల అయిన రామమందిర నిర్మాణం పూర్తి చేసి ఎన్నికలకు వెళ్తోంది. దీంతో ఎన్డీయేకు హ్యాట్రిక్ ఖాయమనే అంచనాలు వచ్చేశాయి. అయితే అంచనాలను అందుకోవడంలో కొంతమేర విఫలమైనా మిత్రుల సాయంతో కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. దీంతో ప్రధాని మోడీ హ్యాట్రిక్ సాధించారు. అలాగే కేంద్రంలో మరింత బలపడ్డారు.అటు లోక్ సభ ఎన్నికలకు ముందు ఇండియా కూటమిగా ఏర్పడి పొత్తుల విషయం లోనే నానా తంటాలు పడిన కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీ ఎన్నికల్లో మాత్రం అనూహ్య ఫలితాలు అందు కున్నారు. ముఖ్యంగా బీజేపీ కంచుకోటగా భావి స్తున్న యూపీలో సగానికి పైగా సీట్లను కాంగ్రెస్, ఎస్పీతో కూడిన ఇండియా కూటమి సాధించడం, మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాల్లో సాధిం చిన విజయాలు కాంగ్రెస్ కు ప్లస్ అయ్యాయి. అదే సమయంలో ఇండియా కూటమితో పాటు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో రాహుల్ గాంధీ కీలక పాత్ర పోషించారు. దీంతో సహజంగానే లోక్ సభలో తొలిసారి విపక్ష నేతగా మారారు.కేంద్రంలో ప్రధాని మోడీ ప్రభావం గతంతో పోలిస్తే కాస్త తగ్గినట్లు కనిపిస్తున్నా హ్యాట్రిక్ ప్రభుత్వాన్ని నడుపుతుండటం ఆయనకు, ఆయన పార్టీ బీజేపీకి ప్లస్ గానే చెప్పుకోవచ్చు. అలాగే రాహుల్ గాంధీ గతంలో ఎన్నడూ లేనంత చురుగ్గా, ఉత్సాహంగా కనిపిస్తున్నా రు. లోక్ సభలో పదేళ్ల విరామం తర్వాత కాంగ్రెస్ పార్టీ వందకు పైగా లోక్ సభ సీట్లు సాధించడం మారుతున్న రాజకీయాలకు నిదర్శనంగా కనిపిస్తోంది. అలా ఒకే ఏడాదిలో ప్రధాని మోడీకి ఎక్స్ టెన్షన్, రాహుల్ కు ఎలివేషన్ వచ్చిపడ్డాయి.

# చాగంటి నియామకం పై కొత్త వివాదం - చంద్రబాబుకు 30 మంది లేఖ..!



అమరావతి : ఏపీ ప్రభుత్వం కేబినెట్ ర్యాంక్ లో చాగంటి కోటేశ్వరరావును సలహాదారుగా నియమించింది. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు ఈ నియామకం చేసింది. ఇప్పుడు ఈ వివాదం పైన కొత్త చర్చ మొదలైంది. పురాణ ప్రవక్త చాగంటి కోటేశ్వరరావును సలహాదారుగా నియమించ డం నిరాశ కలిగించిందంటూ30 మంది ప్రముఖులు సీఎం చంద్రబాబుకు లేఖ రాసారు. ప్రభుత్వ నియామక నిర్ణయం పై పునరాలోచన చేయాలని కోరారు .ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక పదవిని కేటాయిం చింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైతిక విలువల సలహాదారుగా చాగంటి నియామకం పైన ఇప్పుడు కొత్త చర్చ మొదలు పెట్టారు. విద్య విలువల సలహాదారుగా.. పౌరాణిక ఉపన్యాసకులను నియామం ఏంటనే ప్రశ్నలు మొదలయ్యాయి. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు గేయానంద్ అధ్యక్షతన ఆన్‌లైన్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న వారు చాగంటి నియామకం పైన చర్చించారు. నిరసన వ్యక్తం చేసారు. ఈ నియామకం పైన పునరాలోచన చేయాలని కోరుతూ సమావేశంలో పాల్గొన్న వారు ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాసారు. సినీ దర్శకులు సి ఉమామహేశ్వరరావు, న్యాయ వాది సుంకర రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వర రావుతో సహా పలువురు ప్రముఖులు ఈ లేఖ రాసిన వారిలో ఉన్నారు.కూటమి ప్రభుత్వం ఆధునిక ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిస్తుందని ఆశిస్తున్న తమక విద్యార్థుల నైతిక విలువల కోసం పురాణ ప్రవక్త చాగంటి కోటేశ్వరరావును సలహాదారుగా నియమించడం నిరాశ కలిగించిందని పేర్కొన్నారు. విద్యా వైజ్ఞానిక సామాజిక రంగాల్లో చిరకాలంగా పనిచేస్తున్న తాము ఈ లేఖ ద్వారా తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నట్లు పేర్కొన్నారు. మానవుడు ప్రకృతి రహస్యాలను ఒక్కోదాన్నీ గుప్పెట్లోకి తెచ్చుకొని, అంతరిక్షపు అంచులకు చేరుకుంటున్న కాలంలో మనం వున్నామని వివరించారు. ఇలా ప్రపంచమంతా పరుగులు తీస్తున్న ధోరణికి భిన్నంగా మన భవిష్యత్తరాన్ని పురాణ యుగంలోకి మళ్లించడం మనల్ని ఎక్కడికి తీసుకు వెళుతుందో తమ ప్రభుత్వం గుర్తించాలని లేఖలో సూచించారు.మనది వైవిధ్య భరిత సాంస్కృతిక మూలాలున్న దేశంగా పేర్కన్నారు. ఈ భిన్నత్వమే మన శక్తీ, మన సౌందర్యమని వివరించారు. దీనిని కలకాలం నిలబెట్టుకో వడం ద్వారానే మనం సర్వతో ముఖాభివృద్ధి చెందగలమని చెప్పుకొచ్చారు. దీనికి తగినట్టు మన విద్యార్థుల్ని తీర్చగలిగేందుకు పౌరాణిక నీతులు ఎంతవరకు పనికొస్తాయో ఆలోచించాలని లేఖలో సూచించారు. మన విద్యా విధానం ఏ మాత్రం శాస్త్రీయంగా లేదని.. మన పిల్లలు తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనవుతు న్నారని వివరించారు. మొదట మన విద్యారంగంలో తీవ్రమైన మార్పులు తీసుకురావాల్సి ఉంద ని చెప్పుకొచ్చారు. వీటిని వున్నట్టే వుంచి పురాణకాలపు నైతిక విలువలను బోధించడంతో ఏం ప్రయోజనం వుంటుందని ప్రశ్నించారు. విద్యార్థుల్ని సమకాలీన ప్రపంచానికి సమర్థులైన ప్రతిని ధులుగా తీర్చిదిద్దడంలో పౌరాణిక పండితులు చేయగలిగిందేమీ లేదని అభిప్రాయపడ్డారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# India's maritime legacy: Lessons from history



Revisiting India's maritime legacy can drive advancements in naval strength, trade security and regional cooperation, paving the way for a strong maritime futureIndia has a rich maritime history dating back to the Indus Valley civilisation. People of ancient Indian empires such as Mauryas and Cholas were active seafarers who undertook long and arduous voyages for trade, cultural, religious and political causes. Various regional powers and rulers such as Marathas, Marakkars and even Mughals tried to contest the ascendancy of European naval supremacy in Indian waters. The present-day Indian Navy was born out of the Royal Indian Navy in 1947, with already meagre assets divided between India and Pakistan. As a result, the Indian Navy was initially a coastal force responsible for coastal defence and protection of maritime trade. The Indian Navy proved its mettle during the liberation war of Bangladesh in 1971.The decisive and bold actions by the Navy in the 1971 war made the nation realise the potential of the silent, yet dynamic and effective element of the comprehensive national power. Commencing with the international humanitarian and disaster relief operations in the aftermath of the 2004 Tsunami, the Indian Navy has significantly stepped up its operational tempo.The recent successes of the Indian Navy in anti-piracy operations in the Gulf of Aden protecting mariners of various nationalities, including Pakistanis, have been internationally appreciated. Indian Navy ships have evacuated personnel of the Indian diaspora and citizens of friendly foreign countries from conflict areas such as Lebanon (2006) and Yemen (2015).Ancient Indian Maritime Culture As India strives for its rightful position on the global stage, we need to revive and study the historical and indigenous Indian maritime strategic thought. Our scriptures, treatises and literature reference the rich Indian maritime strategic culture. Other powers that arose in the Indian sub-continent such as Satavahanas, Pallavas, Pandyas, Cholas and many others continued the rich maritime traditions of the Indian civilisation well past the decline of the mighty Mauryan empire. The adoption of a new naval ensign inspired by the spirit of Shivaji's maritime endeavours is a step in this direction that needs to be ingrained in the ethos of all maritime and naval endeavours of the nation.Shivaji's Maritime Endeavours: The Marathas were the only Indian power between the 17th to early 19th centuries who successfully challenged the growing European influence in Indian waters.Shivaji, his son Sambhaji Maharaj and their able Admirals such as Mayank Bhandari, Dautat Khan, Sidhoji Gujar and legendary Kanhoji Angre raised and maintained a strong Navy of over 5000 personnel comprising over 300 vessels at its peak. Noted historian Jadunath Sarkar acknowledges that "Nothing proves Shivaji's genius as a born statesman more clearly than his creation of a navy and naval bases". The Maratha naval prowess was further consolidated under Maratha Admiral Kanhoji Angre from 1699 onwards. He effectively challenged the British maritime power on the West coast from his base at Vijaydurg in Ratnagiri.His tactics of attacking the deep draught British ships with shallow water crafts, utilising the shelter of shallow natural harbour and fortress with mounted heavy guns were akin to typical sea denial and littoral warfare operations practised by modern navies. Such was the Maratha naval supremacy that even a combined Anglo-Portuguese assault on Kolaba island of Mumbai in 1772 failed to dislodge the Marathas. Strategic Maritime Culture of Cholas The earliest mention of Chola's naval prowess dating back to Roman records of the 1st century AD highlights the presence of a flourishing port at Kaveripatnam and the King's fleet escorting merchant ships into the harbour.The Periplus of the Erythrean Sea mentions the voyage of the early Chola ship 'Colandia' from Kaveripatnam to islands in the Pacific Ocean. The maritime power of Cholas reached its peak between the 9th and 10th centuries during which the Cholas developed a strong Navy with Blue Water capabilities and established robust trade links with China and South East Asia. The seafarers of the Chola empire had exceptional navigational skills and, an understanding of the seas, monsoons, winds and currents. They were conversant with the use of a 32-point Arab-Tamil wind compass and as many as 56 stars in the Northern Hemisphere for navigation. Despite the lack of a rudder and magnetic compass, the Cholas seafarers could traverse the distance between India and Southeast Asia in twelve to fifteen days, indicative of their Blue Water capability. The maritime endeavours of c Cholas provide valuable insights for stakeholders of the contemporary Indian maritime strategy. The Indian maritime outlook for the Indian Ocean Region that has evolved from the 'Look East' to 'Act East' and the Security and Growth for All in the Region (SAGAR) can draw inspiration from India's maritime legacy. Initiatives like anti-piracy missions in the Gulf of Aden, HADR missions, Sagarmala and Port Led Development, SAGAR, Atma Nirbharta and Make in India etc. have common threads with the maritime practices of Cholas.

# Domestic compulsions get the better of Trudeau

While the Canadian Prime Minister Justin Trudeau's focus on India may serve short-term political goals, it risks long-term damage to bilateral relationsRecently, the Royal Canadian Mounted Police (RCMP) made sensational claims accusing Indian diplomats of engaging in acts of violence, intimidation, and murder targeting Khalistani extremists, allegedly with the help of the Lawrence Bishnoi gang. This accusation came just two days before Canadian Prime Minister Justin Trudeau was scheduled to testify before the Foreign Interference Commission, which was investigating allegations of Chinese interference in elections. These allegations suggested that such interference had benefited Trudeau's Liberal Party, contributing to its electoral success and the loss of seats for Conservative candidates.

Notably, a day before the RCMP's claims, members of Trudeau's government leaked sensitive information to The Washington Post (WP) to amplify Ottawa's narrative internationally. On October 16, Trudeau appeared before the commission but devoted significant attention to India instead of addressing the allegations of Chinese interference. He admitted to having no "hard evidence" but only "intelligence inputs" regarding the claims against India, raising questions about his motives.

Political Diversion

Prime Minister Trudeau faces mounting dissatisfaction among Canadians over various domestic crises, including high living costs, an unaffordable real estate market, immigration issues, and rising unemployment. Economic challenges such as slow growth, a widening fiscal deficit, and stagnating per capita GDP have further eroded Trudeau's support. Additionally, accusa-



tions of personal extravagance and the unpopular carbon tax have compounded public frustration. Speculation abounds that Trudeau may also be contending with internal dissent within his party.

Khalistani Separatism

For decades, India has criticised Canada for allegedly providing a safe haven to Khalistani separatists, driven largely by domestic vote bank politics. The most egregious example of Canada's leniency toward Khalistani extremists was the 1985 Air India Flight 182 bombing. Despite prior intelligence, Ottawa has been accused of failing to prevent the attack or bring its perpetrators to justice.Sikhs represent approximately 2.1% of Canada's population but hold disproportionate influence with 4.4% of parliamentary representation. While the majority of Sikh Canadians do not support Khalistan, a vocal minority of Khalistani extremists wields significant political influence through intimidation and mobilization. Their support ensures votes, financial contributions, and political protection, making Canadian politicians reluctant to alienate them.Maxime Bernier, leader of the People's Party of Canada, has openly criticized this dynamic. He condemned Trudeau and Conservative leader Pierre Poilievre for not naming "Khalistani Sikhs" while condemning attacks on Hindu temples, accusing them of pandering to extremist elements. Bernier argued that Canada must collaborate with India to address Khalistani extremism instead of jeopardising bilateral relations.Toronto MP Kevin Vuong also raised concerns over the growing threat to Hindu Canadians following recent attacks on temples.

India's Response

Ottawa has accused India of being uncooperative in the investigation into the killing of Hardeep Singh Nijjar, a prominent Khalistani figure. However, some analysts suggest the issue lies in Canada's limited geopolitical leverage compared to the United States. For instance, WP reports allege that the CIA assisted in gathering evidence implicating Indian operatives in potential plots against Khalistani leaders. In contrast, Canada has only intelligence inputs from its Five Eyes partners and intercepted conversations of Indian diplomats.Ironically, while Canada prioritises the safety of Khalistani extremists, acts of violence, hate speech, and threats targeting Indian diplomats, temples, and community leaders have received little attention from Trudeau's government.

Trudeau's Dilemma

Recent revelations have further complicated Trudeau's position. Last month, RCMP Commissioner Mike Duheme claimed to have "irrefutable evidence" implicating senior Indian officials in Nijjar's murder. However, Trudeau later denied possessing any such evidence, calling leaks to The Globe and Mail baseless and criminal. This inconsistency has fueled speculation about Trudeau's motives and whether external pressures—such as U.S. intelligence directives or political considerations—might be influencing his stance.

Future of India-Canada Relations

Despite robust people-to-people ties and ongoing trade, India's relationship with Canada has been fraught with tensions over Khalistani extremism. The issue transcends Trudeau or the Liberal Party and reflects deeper systemic problems in Canadian politics. Conservative leader Pierre Poilievre, while maintaining a neutral stance, has also avoided directly addressing Khalistani extremism, raising doubts about whether a change in government would significantly alter Canada's approach.India has historically responded to incidents involving Khalistani extremism in Canada with diplomatic protests and calls for accountability. However, experts argue that India should adopt a more proactive and sustained approach, raising the issue at international forums like the United Nations and during bilateral dialogues with Western nations. Emphasising the principles of hate speech and incitement laws, which exist in Canadian legislation, could strengthen India's case against Khalistani violence.

# 190 Crore DLF Penthouse Shatters Real Estate Records!

Within the domain of genuine legacy, the advertisement regularly takes after a high-stakes diversion, where properties are the chips and each exchange can set unused records. As of late, the stakes come to an all-time high with a penthouse in Gurgaon's DLF Camellias offering for a bewildering ?190 crores. This momentous bargain, not only breaks records but also highlights the furious competition between skyrocketing genuine bequest costs and the opening day collections of blockbuster movies, taking off numerous shocked by the sheer greatness of such exchanges.The deal, which took put on December 2, included Info-x Program Tech Pvt Ltd obtaining a sprawling 16,290 square feet penthouse. The amazing cost deciphers to ?1.18 lakh per square foot in the super region and ?1.82 lakh per square foot in the carpet region, stamping it as the most noteworthy recorded cost for a high-rise loft in India. This bargain has ended up being a central point of dialogue in media circles, especially since such extreme costs are regularly related to extravagant markets in cities like Delhi and Mumbai, not Gurgaon.Gurgaon has developed as a hotbed for extravagance genuine domain, drawing in high-net-worth people looking for upscale living spaces. The region's request is opened up by its nearness to major trade centre points and elite neighbour hoods, winning it the epithet "billionaires' push." This later exchange underscores the developing drift of ultra-luxury properties in Gurgaon, where requests proceed to surge as princely buyers run to secure their put-in this select advertise. Looking ahead, the direction of Gurgaon's genuine domain showcase shows up promising. As extravagance advancements like DLF's Camellias proceed to draw in consideration and venture, we may witness indeed more record-breaking deals in the near future. With an expanding number of affluent people looking for unparalleled living encounters, Gurgaon's status as a head goal for a high-end genuine bequest is likely to cement further, potentially rivalling indeed the foremost prestigious ranges in Mumbai and Delhi.

# Indian Students Face Alarming Surge in Violent Attacks!



Within the tremendous scene of instruction overseas, where dreams take flight, a dull cloud looms over the encounters of Indian understudies. Later measurements uncover an upsetting slant: assaults against Indian understudies in outside nations have surged since 2019, coming about in 20 appalling passings. The Joined together States and Canada account for a stunning 80% of these episodes, with the Service of Outside Issues detailing that nine Indian understudies were assaulted in Canada and seven within the U.S. This disturbing rise raises genuine questions approximately security and security for those seeking after their instruction distant from domestic.Whereas Canada and the U.S. dominate the features, savagery against Indian understudies isn't limited to these two countries. Other nations such as Russia, Ireland, and Australia have moreover detailed occurrences, with Russia recording the most elevated number of assaults at 14, in spite of the fact that none were deadly. The broader suggestions of these insights paint a bleak picture for the Indian community overseas, highlighting an unavoidable issue of prejudice and viciousness that rises above borders. In Canada alone, there have been 163 passings of Indian understudies over the past five a long time, underscoring a squeezing requirement for comprehensive security measures.The Indian community overseas is progressively powerless to such viciousness, inciting calls for more grounded security conventions and back frameworks. With around 1.3 million Indian understudies examined in Canada, it is basic that colleges and governments prioritize their well-being. The need for satisfactory assurance not as it were imperils lives but undermines the instructive goals of incalculable youthful people who look for openings abroad. The community's strength is commendable, however,it must be reinforced by systemic changes to guarantee a more secure environment for all.As we see to long-standing time, it is vital to foresee a move in how nations address these challenges. Increased mindfulness and backing may lead to stronger security measures and community bolster systems for universal understudies. The hope is that through collective endeavours from governments, instructive education, and nearby communities, we will make a more secure scene where understudies can thrive without fear. As it were at that point can we really honor the desires of those who wander overseas to seek after their dreams and construct a stronger future?

# Graffiti That Fueled Syria's Unstoppable War!



Within the embroidered artwork of history, a single thread can untangle a complete texture, and such was the case in Syria when a 14-year-old girl's spray painting touched off a transformation. In 2011, within the little town of Daraa, Mouawiya Syasneh spray-painted the words "Ejak el entryway, ya doctor" (It's your time, Specialist) on a divider, focusing on President Bashar al-Assad and his therapeutic foundation. This apparently harmless act of resistance rapidly got the start that lit the combine of a national rebellion, changing into one of the deadliest respectful wars of the 21st century.What started as a high school trick borne out of dissatisfaction heightened drastically when Mouawiya and his companions were captured and tormented by the regime's mystery police. Their brutal treatment touched off shock among the nearby populace, driving broad challenges in Daraa. On Walk 15, 2011, these challenges advanced into Syria, to begin with, the facilitated "Day of Rage," motivated by comparative developments over the Middle Easterner world. The reaction from Assad's administration was quick and rough, as security powers unleashed tear gas and live ammo on serene demonstrators, advance fueling open outrage.As pictures of the battered boys circulated online, they got to be images of resistance against abuse. The introductory calls for political reform quickly morphed into requests for flexibility and an end to Assad's run the show. The circumstance weakened when deserters from Assad's armed forces shaped the Free Syrian Armed Forces (FSA), checking the transition from serene challenges to outfitted strife. Radical bunches like ISIS abused the chaos, complicating an as-of-now desperate circu mstance. Twelve long times afterwards, Syria remains in turmoil, with over 500,000 lives misplaced and millions uprooted. As we see to long term, it is obvious that the echoes of Mouawiya's graffiti will proceed to reverberate. With continuous turmoil and later reports of revolt groups picking up ground against Assad's administration, there's a developing plausibility that another wave of alter might clear through Syria. The potential for recharged strife or indeed a move in control flow looms huge on the skyline, proposing that this chapter in Syrian history is remote from closed.


# Trump's Shocking Plan: Mass Deportations and End of Birthright Citizenship



Within the political field, the arrangement is set for an emotional execution, and President Donald Trump is balanced to require a central arrangement with his driven migration plan. In a later meeting on NBC News' "Meet the Press," Trump laid out plans that may reshape the scene of movement within the Joined together States, including mass extraditions of undocumented migrants and the questionable move to conclude bequest citizenship. These propositions flag a return to hardline approaches reminiscent of his to begin with the term, lighting furious talks about their suggestions for millions living in America.Upon taking office on January 20, Trump extreme to announce illicit migration as a national crisis, which would permit him to designate government assets for a broad crackdown. The Division of Homeland Security gauges that around 11 million undocumented migrants as of now dwell within the U.S., a figure that has likely developed. When pressed on whether he points to expelling all people without lawful status, Trump expressed, "I think you've got to do it," emphasizing the requirement for strict adherence to migration laws. This statement sets the organisation for a noteworthy heightening in authorization activities against undocumented people.Whereas Trump's position shows up uncompromising, he communicated an eagerness to arrange securities for "Dreamers" those brought to the U.S. as children. This marks a potential move from his past administration's endeavours to dismantle DACA, which has given little help from extradition for these people. Trump has shown that Republicans may well be open to talks about safeguarding Visionaries, recommending that bipartisan participation might be on the skyline in spite of his forceful talk.As Trump's organization gears up for its moment term, the challenges ahead are imposing. The proposed mass extraditions and changes to inheritance citizenship will without a doubt confront legitimate obstacles and open backfire. Faultfinders contend that such measures may lead to family divisions and strain government assets whereas supporters demand they are essential for national security and implementing migration laws. Looking ahead, as Trump plans to execute these clearing changes, it is likely that migration will stay a characterizing issue of his administration, shaping not as it were arrangement but to open opinion within a long time to come.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM







## ఆస్ట్రేలియాతో సిరీస్‌లో అదరగొడుతున్న తెలుగు కుర్రాడు..



తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో అద్భుతంగా రాణిస్తున్నాడు. అతనికి ఇది తొలి టెస్ట్ సిరీస్ అయినా ఏ మాత్రం భయం లేకుండా ఆస్ట్రేలియా బౌలర్లను ఎదుర్కొంటున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టెస్ట్ లో భారత్ ఓడిపోయినప్పటికీ నితిశ్ రెడ్డి ఆట అందరిని ఆకట్టుకుంది. అతను ఈ సిరీస్ లో అనుభవం ఉన్న ఆటగాడిలా ఆడుతున్నాడు. అతని ఆట చూసిన వారు ప్రశంసలు కురిపిస్తున్నారు. మొదటి టెస్ట్ లో నితీశ్ కుమార్ రెడ్డి ఎలాంటి బెరుకు లేకుండా ఆడాడు..మొదటి ఇన్నింగ్స్ లో టాప్ స్కోరర్ గా నిలిచాడు. 59 బంతుల్లో 41 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్ లో 38 పరుగులతో నాటౌట్ గా నిలిచాడు. ఈ మ్యాచ్ లో ఇండియా 295 పరుగుల తేడాతో గెలిచింది. కానీ పింక్ బాల్ టెస్ట్ ఇండియా తేలిపోయింది. 10 వికెట్ల తేడాతో ఓడిపోయింది. ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్ లో నితీశ్ కుమార్ రెడ్డి టాప్ స్కోరర్ గా నిలిచాడు. 54 బంతుల్లో 42 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్ లో కూడా టాప్ స్కోరర్ గా నిలిచాడు. 47 బంతుల్లో 42 పరుగులు చేశాడు. రెండు టెస్టుల్లో కూడా నితీశ్ కుమార్ రెడ్డి ఆకట్టుకున్నాడు. అయితే అతను తన స్కోర్ ను భారీ స్కోర్ గా మార్చలేకపోయాడు. హాఫ్ సెంచరీ కూడా నమోదు చేయలేకపోయాడు. అయితే అతని మంచి భవిష్యత్ ఉందని నిపుణులు చెబుతున్నారు. అతను ఇంకా తన ఆటను మెరుగుపరుచకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు. ఆస్ట్రేలియా వంటి పెద్ద జట్లపై నితీశ్ కుమార్ ఆత్మవిశ్వాసంతో ఆడాడు. ఇది ప్రతి ఆటగాడికి అవసరమని వివరించారు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఇండియా నుంచి అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లలో నితీశ్ రెండో స్థానంలో ఉన్నాడు.యశ్వసి జైస్వాల్ రెండు టెస్టుల్లో 185 పరుగులు చేయగా.. నితీశ్ రెడ్డి 163 పరుగులు చేశాడు. నితీశ్ రెడ్డి బ్యాట్ తోనే కాకుండా బాల్ తోనూ తన వంతు సహకారం అందిస్తున్నాడు. అతను మొదటి టెస్ట్ లో ఒక వికెట్ తీయగా.. రెండో టెస్ట్ లో కూడా ఒక వికెట్ పడగొట్టాడు. అతడు నిలకడా రాణిస్తూ ఉంటే టీమిండియాకు ఆల్ రౌండర్ మారే అవకాశం ఉంది.

## సిరాజ్ - హెడ్ మధ్య వాగ్వాదం - క్లారిటీ ఇదే..!

భారత్ ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఇరు జట్ల ఆటగాళ్లు వాగ్వాదాలకు దిగుతున్నారు.చాలా ఎమోషనల్ అవుతున్నారు. ఇరు జట్ల మధ్య యుద్ధం నువ్వా నేనా అన్నట్లుగా సాగుతోంది. తాజాగా ఆట రెండో రోజున ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ ట్రావిస్ హెడ్‌ను టీమిండియా పేసర్ మొహ్మద్ సిరాజ్ అద్భుతమైన బంతితో ఔట్ చేశాడు.అప్పటి దాకా అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించిన ట్రావిస్ హెడ్ 141 బంతుల్లో 140 రన్స్ చేశాడు. ఆ తర్వాత మొహ్మద్ సిరాజ్‌కు చిక్కాడు.దీంతో ఆస్ట్రేలియా గౌరవప్రదమైన స్కోరు చేసింది.ట్రావిస్ హెడ్‌ను అద్భుతమైన బంతి వేసి బౌల్డ్ చేశాడు సిరాజ్. ఇదే ఊపుమీద ట్రావిస్ హెడ్‌ను పెవీలియన్‌కు వెళ్లాల్సిందిగా సంజ్ఞ చేశాడు. ట్రావిస్ హెడ్ కూడా బౌల్డ్ అయ్యాక పెవీలియన్‌కు వెళుతూ ఏదో అన్నట్లుగా కెమెరాలో కనిపించింది.దీంతో అటు స్టేడియంలో ఉన్నవారు ఇటు టీవీల ముందు కూర్చుని మ్యాచ్‌ను చూస్తున్న వారికి ఇద్దరి మధ్య ఏదో వాగ్వాదం జరిగిందనే అభిప్రాయం నెలకొంది. అయితే మ్యాచ్ తర్వాత ట్రావిస్ హెడ్ మీడియాతో మాట్లాడాడు. ఈ సందర్భంగా తన బ్యాటింగ్ గురించి చెప్పుకొచ్చాడు. తాను సిరాజ్ వేసిన అద్భుతమైన బంతికి ఔటయ్యాక, సిరాజ్‌ను అభినందించానని అయితే దీన్ని టీమిండియా ఫాస్ట్ బౌలర్ తప్పుగా అర్థం చేసుకున్నాడని వెల్లడించాడు.సిరాజ్‌ను ఏదో అన్నట్లుగా ఆయన అనుకున్నాడని వాస్తవానికి సిరాజ్‌ను అభినందించినట్లు స్పష్టం చేశాడు ట్రావిస్ హెడ్.అయితే సిరాజ్ తనను తప్పుగా అర్థం చేసుకోవడంతో చాలా బాధపడ్డట్టు హెడ్ చెప్పాడు.టీమిండియా ఆటగాళ్లు ఇలానే ప్రవర్తిస్తారంటే ఇక వారిష్టం అంటూ హెడ్ ఒక్కింత అసహనం వ్యక్తం చేశాడు..' నేను వెల్ బౌల్డ్ సిరాజ్ అని చెప్పాను. సిరాజ్ మాత్రం దాన్ని తప్పుగా అర్థం చేసుకున్నాడు.పెవీలియన్ వైపు తన వేలు చూపించి వెళ్లు అన్నప్పుడు నేను కూడా రియాక్ట్ అయ్యాను. జరిగిన ఉదంతంపై చాలా బాధపడ్డాను.వాళ్లు ఇలానే ఉంటాం అంటే ఇక వారిష్టం" అని ట్రావిస్ హెడ్ అన్నారు.ఇదిలా ఉంటే సిరాజ్ చేసిన ఆ చర్యపై ఆడిలైడ్ స్టేడియంలో ఆస్ట్రేలియా సపోర్టర్స్ నుంచి స్ట్రాంగ్ రియాక్షన్ వచ్చింది. ఓవైపు వికెట్లు పడుతున్నప్పటికీ ట్రావిస్ హెడ్ మాత్రం టీమిండియా బౌలర్లపై విరుచుకు పడ్డాడు.141 బంతుల్లో 140 పరుగులు చేశాడు. ఈ సెంచరీని కొన్ని రోజుల క్రితమే పుట్టిన తన కొడుక్కి అంకితం చేశాడు ఈ సన్‌రైజర్స్ ఆటగాడు.బ్యాటింగ్‌కు దిగిన హెడ్..అటు వైపు బుమ్రానా, సిరాజా, హర్షిత్ రానానా, మరొకరా అనే తేడా లేకుండా వచ్చిన బంతిని వచ్చినట్లుగా బౌండరీ కొట్టే ప్రయత్నం చేశాడు. ట్రావిస్ బ్యాటింగ్ చూసినవారికి వన్డేలా ఆడాడనే అభిప్రాయం కలిగింది."కొన్ని వారాల క్రితమే నాకు బాబు పుట్టాడు.అంతకుముందు మిల్లర్ పుట్టగానే ఇదే తరహాలో సెంచరీ చేశాను." అని గుర్తుచేసుకున్నాడు ట్రావిస్ హెడ్.ఇక చివరిలో కొంత రిస్క్ అయినా సరే చాలా దూకుడుగా ఆడినట్లు చెప్పాడు. ఒకానొక సమయంలో టీమిండియా బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారని చెప్పాడు.అయితే ఓ వైపు వికెట్లు పడుతున్నా మరోవైపు తాను దూకుడుగా ఆడి చేసిన ఈ సెంచరీ తనకు చాలా ప్రత్యేకమైనదని ట్రావిస్ హెడ్ చెప్పుకొచ్చాడు.మొత్తానికి రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 29 పరుగుల ఆధిక్యంతో ఉంది. సెకండ్ ఇన్నింగ్స్‌లో భారత్ ఐదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉంది. ఇంకా మూడు రోజుల సమయం ఉండటంతో రిజల్ట్ పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# ఎమోషనల్ గర్ల్ ఫ్రెండ్




ప్యాన్ ఇండియా రేంజ్ లో వరుస బాక్సాఫీస్ సక్సెస్ లతో దూసుకుపోతున్న రష్మిక మందన్న కేవలం బిగ్ బడ్జెట్ సినిమాలను మాత్రమే కాకుండా మంచి కంటెంట్ ఉన్న చిన్న బడ్జెట్ సినిమాలను కూడా చేస్తోంది. రష్మిక మందన్న ఇటీవల పుష్ప 2 సక్సెస్ తో ఫుల్ హ్యాపీగా ఉంది. వరుస హిట్ సినిమాలతో దూసుకుపోతున్న నేషనల్ క్రష్ ఇప్పుడు 'ది గర్ల్ ఫ్రెండ్' అనే లేడీ ఓరియెంటెడ్ సినిమాతో రాబోతుంది.ప్రముఖ నిర్మాణ సంస్థ గీత ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై అల్లు అరవింద్, మారుతి నిర్మాణంలో ఈ సినిమా రూపొందుతుండగా రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. కన్నడ యువ హీరో దీక్షిత్ శెట్టి ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఇక లేటెస్ట్ గా సినిమాకు సంబంధించిన టీజర్ ను విజయ్ దేవరకొండ సోషల్ మీడియాలో విడుదల చేశారు. అందులో విజయ్ వాయిస్ ఓవర్ తో రష్మిక క్యారెక్టర్ ను ఒక కవిత తరహాలో హైలెట్ చేశారు.కాలేజ్ బ్యాక్ డ్రాప్ లో క్యాంటీన్, క్లాస్ రూమ్, స్నేహితులు అలాగే ప్రేమ సన్నివేశాలు ఆ తరువాత వారి మధ్య వచ్చే అపార్థాలను సినిమాలో చూపించనున్నట్లు అర్థమవుతుంది. స్టోరీ లైన్ మాత్రం మునుపెన్నడూ చూడని విధంగా ఉంటుందని తెలుస్తోంది. నయనం నయనం.. అంటూ విజయ్ ఇచ్చిన వాయిస్ ఓవర్ కంటెంట్ ను హైలెట్ చేస్తోంది. ఇక హేశం అబ్దుల్ బ్యాక్ గ్రౌండ్ సాంగ్ మ్యూజిక్ కూడా ఫీల్ గుడ్ తరహాలో ఉంది.రష్మిక ఒక కాలేజ్ అమ్మాయి తరహాలో చాలా క్యూట్ గా కనిపిస్తోంది. ఆమె ఇదివరకు చేసిన పాత్రలకంటే కూడా ఈ పాత్ర చాలా డిఫరెంట్ గా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. అలాగే చాలా ఎమోషనల్ డెప్త్ ఉన్న స్టోరీ లైన్ అని అర్థమవుతుంది. దర్శకుడు రాహుల్ ఇదివరకే చిలసౌ సినిమాలో కూడా భావోద్వేగ సన్నివేశాలతో ఎంతగానో ఆకట్టుకున్నాడు. ఇక ఇప్పుడు ఈ సినిమాలోని సీన్స్ కూడా మరింత హైలెట్ కానున్నట్లు అర్థమవుతుంది.ఇదివరకే ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్స్, గ్లింప్స్ రిలీజ్ చేయగా పాజిటివ్ బజ్ అందుకుంది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా యూనిట్ మిగిలిన వర్క్ ను వీలైనంత త్వరగా ఫినిష్ చేయాలని చూస్తోంది. అలాగే రిలీజ్ డేట్ పై కూడా త్వరలోనే క్లారిటీ ఇవ్వనున్నారు.

# నీలిరంగు చీరలో ఓజి బ్యూటీ



నీలిరంగు చీరలోనే చందమామ నువ్వే జాణ అనే సాంగ్ 'గోవిందుడు అందరివాడేలే' సినిమాలోది. ఈ పాట ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికి తెలిసిందే. అమ్మాయిల అందాన్ని వర్ణించడానికి వారి కట్టు బొట్టు అన్నింటిని కవి హృదయం చూస్తుంది. సౌత్ ఇండియా అంటేనే చీరకట్టుకి పుట్టినిల్లు లాంటిది. ఇక్కడ మగువలు ఎక్కువగా చీరలు ధరించడానికి ఇష్టపడతారు. పురుషులు కూడా చీరలో కనిపించే అమ్మాయిలని ఎక్కువగా చూస్తూ ఉంటారు.చీరకట్టు ఎవరి దృష్టినైనా ఇట్టే లాగేస్తుంది. అందుకే మన హీరోయిన్స్ కూడా చీరలలో ఎక్కువగా తళుకులీనుతూ ఉంటారు. ప్రస్తుతం తెలుగు తమిళ్ భాషలలో స్టార్ హీరోలతో వరుసగా సినిమాలు చేస్తోన్న అందాల భామ 'ప్రియాంకా అరుళ్ మోహన్' కూడా చక్కనైన నీలిరంగు చీరలో చందమామలా కట్టిపడేసే రూపంతో ఇన్‌స్టాగ్రామ్ లో మెరిసిపోతుంది. ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.అమ్మడు అందానికి ఈ నీలిరంగు చీర మరింత వన్నె తెచ్చిందని ఇన్ స్టాగ్రామ్ లో ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఆమె రూపానికి ఆభరణంలా ఆ చీరరంగు ఉందని అంటున్నారు. చురుకైన కళ్లతో చూపులతోనే ప్రియాంక అందరి హృదయాల్ని కొల్లగొడుతుందని ప్రశంసలు కురిపిస్తున్నారు. కన్నడంలో 'ఒందు కథే హెల్ల' అనే సినిమాతో నటిగా తెరంగేట్రం చేసిన ఈ బ్యూటీ రెండో సినిమాని నానితో 'గ్యాంగ్ లీడర్' లో చేసింది.ఈ సినిమా ఆశించిన స్థాయిలో సక్సెస్ కాకపోయిన వెంటనే శర్వానంద్ కి జోడీగా 'శ్రీకారం' మూవీలో ఛాన్స్ అందుకుంది. ఈ చిత్రం పెద్దగా మెప్పించలేదు. అయితే తమిళంలో శివ కార్తికేయన్ కి జోడీగా చేసిన 'డాక్టర్' మూవీ సూపర్ హిట్ అయ్యింది. వెంటనే సూర్యతో 'ఈటీ' మూవీలో జతకట్టింది. వరుసగా తమిళ్ సినిమాలు చేస్తూ వస్తోన్న ప్రియాంకా అరుళ్ మోహన్ ఈ ఏడాది 'సరిపోదా శనివారం' సినిమాతో తెలుగులో కూడా సూపర్ హిట్ అందుకుంది.తమిళంలో 'కెప్టెన్ మిల్లర్', 'బ్రదర్' సినిమాలలో ధనుష్, జయం రవికి జోడీగా నటించింది. ఈ సినిమాలు పెద్దగా ఆకట్టుకోలేదు. అయితే ఈ అమ్మడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'ఓజీ' మూవీలో లీడ్ రోల్ చేస్తోంది. పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా తెరకెక్కుతోన్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి.

# చీరలో సంయుక్త గ్లామర్ ఘాటు

సంయుక్తా తన తాజా గ్లామర్ లుక్ తో సోషల్ మీడియా ప్రపంచాన్ని మరోసారి ఊపేస్తోంది. ఈ ఫోటోల్లో ఆమె ధరించిన పసుపు, పింక్ కలర్ కాంబినేషన్ చీర ఆమె అందాన్ని మరింత హైలెట్ చేస్తూ కనిపిస్తోంది. చెవిపోగులు, మెడలో పూసలహారం, అలాగే కంచు బ్రాస్‌లెట్ లాంటి ఆభరణాలతో ఆమె లుక్ మరింత ఆకర్షణీయంగా మారింది. సంయుక్తా తన ఈ లుక్ కోసం చాలా శ్రద్ధ తీసుకున్నట్లు కనిపిస్తోంది, ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.సంయుక్త ఎలా కనిపించినా అందంగానే ఉంటుందని మరోసారి నిరూపించింది. ఫ్యాషన్ డ్రెస్సులలోనే కాకుండా చీరలో కూడా తన వయ్యారంతో మైమరిపిస్తోంది. ఇక సంయుక్తా కెరీర్ విషయానికి వస్తే, ఆమె తన ఫిల్మ్ ఇండస్ట్రీ ప్రయాణాన్ని మలయాళ చిత్రాల ద్వారా ప్రారంభించి, తెలుగు, తమిళ భాషల్లో కూడా మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో ఈమధ్య ఆమె చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకున్నాయి.ఆమె ప్రస్తుతం స్వయంభు అనే సినిమాలో నటిస్తోంది, నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా వస్తున్న ఈ చిత్రం పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ పీరియాడిక్ ఫిల్మ్ ద్వారా సంయుక్తా తన నటనతో అభిమానులను ఆకట్టుకోబోతుందని పోస్టర్స్ చూస్తే అర్థమవుతోంది. ఇక సంయుక్తా తన ఫోటోషూట్ల ద్వారా అభిమానులతో ఎప్పటికప్పుడు టచ్‌లో ఉంటోంది. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఆమె షేర్ చేసిన ఈ ఫోటోలు ఆమెను మరింత దగ్గరగా కలిపేలా చేస్తున్నాయి.ఒకవైపు ఆమె త్రెండిషనల్ లుక్స్‌తో అభిమానులను ఆకర్షిస్తుంటే, మరోవైపు గ్లామర్ లుక్స్ లో కూడా ఆమె తన ప్రత్యేకతను చూపిస్తుంది. ఇక రాబోయే ప్రాజెక్ట్‌ల విషయానికి వస్తే, సంయుక్తా ప్రముఖ హీరోలతో కలిసి పలు సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం ఆమె నటిస్తున్న మరో కీలక చిత్రం రామ్, మోహన్ లాల్ సరసన ఒక కీలక పాత్రలో కనిపించబోతోంది. ఈ సినిమా మలయాళంలోనే కాకుండా ఇతర భాషల్లో కూడా విడుదల కానుంది. అదేవిధంగా, శర్వానంద్, బెల్లంకొండ శ్రీనివాస్ నెక్ట్స్ సినిమాలలో కూడా ఆమె మెయిన్ హీరోయిన్ గా అవకాశం అందుకుంది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM